1st Year Happy Work Anniversary.

షణ్ముఖ SHANMUKHAVELUGU వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు | తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152

Good for Health | Best for Readers | THE POWER OF PEN

సంపుటి : 2 సంచిక : 215 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ బుధవారం 02 జూలై 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 215 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Wednesday 02 July 2025 PAGES : 8 PRICE : 3/-

# ప్రధాని మోదీ విదేశీ పర్యటన

# 8 రోజులు..5 దేశాల్లో పర్యటన!



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జూలై 01)

ప్రధాని నరేంద్ర మోదీ ఎనిమిది రోజుల పాటు ఐదు దేశాల్లో పర్యటించనున్నారు. జులై 2 నుంచి ఘనా, ట్రినిడాడ్ అండ్ టొబాగో, అర్జెంటీనా, బ్రెజిల్, నమీబియాల్లో ఆయన పర్యటిస్తారని కేంద్ర విదేశాంగ శాఖలోని ఆర్థిక సంబంధాల కార్యదర్శి దమ్ము రవి వెల్లడించారు. ఐదు దేశాల పర్యటనలో భాగంగా తొలుత జూలై 2, 3 తేదీల్లో ఘనాలో పర్యటిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా ఘనా అధ్యక్షుడితో ప్రధాని మోదీ ద్వైపాక్షిక చర్చలు జరుపుతారన్నారు. ఇరు దేశాల ద్వైపాక్షిక భాగస్వామ్యాన్ని సమీక్షించి.. ఆర్థిక, ఇంధన, రక్షణ సహకారంపై భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు ఉన్న అవకాశాలపై నేతలిద్దరూ చర్చించే అవకాశం ఉన్నట్లు తెలిపారు. బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశాల్లో పాల్గొనేందుకు బ్రెజిల్ వెళ్తున్న ప్రధాని.. ఈ నేపథ్యంలో గ్లోబల్ సౌత్‌లోని పలు కీలక దేశాలతో భారత్ సంబంధాలను విస్తరించడమే లక్ష్యంగా తన పర్యటన కొనసాగించనున్నారు. దీంతో గత 11 ఏళ్లలో మోదీ అత్యంత సుదీర్ఘమైన దౌత్య పర్యటనల్లో ఇదీ ఒకటి కానుంది. జులై 9 వరకు కొనసాగే ఎనిమిది రోజుల పర్యటనలో ప్రధాని రెండు ఖండాలను కవర్ చేయనున్నారు. మోదీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఒకేసారి ఐదు దేశాల్లో పర్యటించడం ఇది రెండోసారి. 2016లో ఆయన అమెరికా, మెక్సికో, స్విట్జర్లాండ్, ఆఫ్గానిస్థాన్, ఖతార్‌లో ఒకేసారి పర్యటించారు. అలాగే, 2015 జులైలో ఆయన ఎనిమిది -మిగతా 2లో

## సార్క్ స్థానంలో కొత్త గ్రూపు

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జూలై 01)

కొన్నేళ్లుగా అచేతనంగా ఉన్న దక్షిణాసియా ప్రాంతీయ సహకార సంఘం (సార్క్) స్థానంలో సరికొత్త ప్రాంతీయ సంస్థను ఏర్పాటుచేసేందుకు చైనా, పాకిస్థాన్ కలిసికట్టుగా కృషిచేస్తున్నట్లు తెలుస్తోంది. సంబంధిత చర్చల్లో రెండు దేశాలూ ఇప్పటికే చాలా పురోగతి సాధించాయంటూ దౌత్యవర్గాలను ఉటంకిస్తూ ఓ ప్రముఖ వార్తాసంస్థ తాజాగా కథనం వెలువరించింది. చైనాలోని కున్మింగ్‌లో పాక్, చైనా, బంగ్లాదేశ్‌ల మధ్య గత నెల 19 నాటి త్రైపాక్షిక సమావేశం కూడా ఆ సమాలోచనల్లో భాగంగానే జరిగినట్లు అందులో పేర్కొంది. భారత్ సహా సార్క్‌లోని ఇతర దేశాలనూ కొత్త కూటమిలోకి ఆహ్వానించడమే లక్ష్యంగా అవి పనిచేస్తున్నాయని తెలిపింది. వాణిజ్యం, అనుసంధానతతో ప్రాంతీయ సంబంధాలను బలోపేతం చేసుకోవాలన్నది కొత్త గ్రూపు లక్ష్యంగా ఉంటుందని వెల్లడించింది. సార్క్‌లో



భారత్, అఫ్గానిస్థాన్, పాక్, బంగ్లాదేశ్, భూటాన్, మాల్దీవులు, నేపాల్, పాకిస్థాన్, శ్రీలంక సభ్యదేశాలు. 2016లో సార్క్ సదస్సు ఇస్లామాబాద్‌లో జరగాల్సి ఉండగా.. ఉరీలో సైనిక శిబిరంపై ఉగ్రదాడిని నిరసిస్తూ ఆ సదస్సులో పాల్గొనేందుకు భారత్ నిరాకరించింది. తర్వాత భూటాన్, అఫ్గానిస్థాన్, బంగ్లాదేశ్‌లు కూడా దానికి హాజరయ్యేందుకు మొగ్గుచూపలేదు. అప్పటి నుంచి సార్క్ అచేతనంగా మారింది.

## ఏపీలో భాజపాని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దుతా: మాధవ్

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 01)

ఆంధ్రప్రదేశ్‌లో భాజపాని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దుతానని ఆ పార్టీ రాష్ట్ర నూతన అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అన్నారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా మాధవ్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు భాజపా జాతీయ కౌన్సిల్ సభ్యుడు మోహన్ ప్రకటించారు.



అనంతరం ప్రస్తుత అధ్యక్షురాలు, రాజమహేంద్రవరం ఎంపీ పురం పురందేశ్వరి నుంచి మాధవ్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్యకర్త గర్వపడేలా భాజపాను బలోపేతం చేస్తానని ప్రకటించారు. పదవి అంటే గొప్పస్థానం కాదు.. అదొక బాధ్యత అని అన్నారు.

## మెడికల్ సీటు ఇప్పిస్తామని సజ్జల సన్నిహితులు మోసం చేశారు.. మంత్రి లోకేశ్‌కు ఫిర్యాదు

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 01)



ఉండవల్లిలోని నివాసంలో మంత్రి నారా లోకేశ్ ప్రజల నుంచి విజ్ఞప్తులు స్వీకరించారు. మెడికల్ సీటు ఇప్పిస్తామంటూ వైకాపా నేత సజ్జల రామకృష్ణారెడ్డి సన్నిహితుడు తమను మోసం చేశాడని ఓ వ్యక్తి లోకేశ్‌కు ఫిర్యాదు చేశారు. తమ కుమారుడికి పీజీ మెడికల్ సీటు ఇప్పిస్తామంటూ సజ్జల రామకృష్ణారెడ్డి సన్నిహితులు మోసం చేశారని -మిగతా 2లో

## గిరిజన గురుకులాల్లో ఔట్‌సోర్సింగ్ బోధనా సిబ్బంది వేతనాలు పెంపు

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జూలై 01)

గిరిజన గురుకులాల్లో ఔట్‌సోర్సింగ్ బోధనా సిబ్బంది వేతనాలను పెంచుతూ ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మొత్తం 1659 మంది వేతనాలను పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. కేటగిరీ ఏలోని




రెసిడెన్షియల్ స్కూళ్లు, కళాశాలల్లో పనిచేస్తున్న సిబ్బందికి వేతనాలను పెంచింది. జూనియర్ లెక్చరర్లు, పీడీ(సి), లైబ్రేరియన్లు, పీజీటీల వేతనాన్ని రూ.24,150, టీజీటీ పీడీ(ఎస్) వేతనాలు రూ.19,350, పీఈటీ, ఆర్ట్, క్రాఫ్ట్ మ్యూజిక్ సిబ్బంది వేతనం రూ.16,300కి పెంచింది. కేటగిరీ బీలోని స్కూళ్లు, కాలేజ్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో 40 మంది జూనియర్ లెక్చరర్లు, 18 మంది పీజీటీల వేతనాలు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. -మిగతా 2లో

## సహజంగానే మనిషి ఆయుర్దాయం 150-200 ఏళ్లు

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 01)

మనిషి ఆయుర్దాయం అందరూ అనుకుంటున్నట్లు వందేళ్లు కాదని యోగా గురు బాబా రాందేవ్ పేర్కొన్నారు. నటి షఫాలీ జరివాలా ఆకస్మిక మరణం తర్వాత.. ఆమె వినియోగించిన



యాంటి ఏజింగ్ ట్యాబ్లెట్లపై తీవ్రస్థాయిలో చర్చ మొదలైంది. ఈ క్రమంలో రాందేవ్ ఓ మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. 'మానవుడి సహజ జీవితకాలం 100 ఏళ్లు కాదు. కనీసం 150-200 ఏళ్ల వరకు ఉంటుంది. ఇటీవల కాలంలో మనం మెదడు, గుండె, కళ్లు, కాలేయంపై ఎక్కువ ఒత్తిడి పెడుతున్నాం. ప్రజలు ఇప్పుడు 100 ఏళ్లు తినాల్సిన ఆహారాన్ని కేవలం 25 ఏళ్లలోనే తీసుకుంటున్నారు' అని రాందేవ్ పేర్కొన్నారు. ఈసందర్భంగా అందరికీ ఆహార క్రమశిక్షణ, మంచి జీవనశైలి ముఖ్యమని నొక్కి చెప్పారు. తనకు ఇప్పుడు 60 ఏళ్లు దాటాయని, అయినా నిత్యం యోగా చేయడం, మంచి ఆహారం, జీవనశైలి కారణంగా ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉన్నానని తెలిపారు. 2021లో గుండెపోటుతో మృతిచెందిన నటుడు సిద్ధార్థ్ శుక్లా, ఇటీవల మరణించిన నటి షఫాలీ గురించి మాట్లాడుతూ.. మానవ శరీరం లోపలి నుంచి బలంగా ఉండాలన్నారు. మన శరీరంలో ప్రతీ కణానికి సహజమైన జీవితకాలం ఉంటుందని తెలిపారు. దానిపై ప్రభావం పడేలా ఏదైనా చేసినప్పుడు.. అది అంతర్గతంగా ఇబ్బందులు తలెత్తేలా చేస్తుందన్నారు. ఫలితంగా గుండెపోటు వంటి పరిస్థితులు వస్తాయన్నారు. -మిగతా 2లో

## మేం అధికారంలోకి వస్తే ఆర్‌ఎస్‌ఎస్‌పై నిషేధం కాంగ్రెస్ మంత్రి ఖర్గే సంచలన ప్రకటన

ఆర్‌ఎస్‌ఎస్ విద్వేషాలు వ్యాప్తి చేస్తోందని ఆరోపణ

సంస్థకు వచ్చిన రూ. 250 కోట్ల నిధులపై దర్యాప్తు జరపాలని డిమాండ్

రాజ్యాంగాన్ని, జాతీయ జెండాను ఆర్‌ఎస్‌ఎస్ వ్యతిరేకిస్తుందని విమర్శ

బీజేపీ దాని కీలుబొమ్మలా మారిందన్న ప్రియాంక్ ఖర్గే



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 01)

కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్‌ఎస్‌ఎస్)పై నిషేధం విధిస్తామని కర్ణాటక మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత ప్రియాంక్ ఖర్గే సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆర్‌ఎస్‌ఎస్ సంస్థ దేశంలో విద్వేషాలను ప్రోత్సహిస్తోందని, రాజ్యాంగ పరిధికి లోబడి నడుచుకోవడం లేదని ఆయన ఆరోపించారు. ఈ సందర్భంగా ప్రియాంక్ ఖర్గే మాట్లాడుతూ "ఒకవేళ మేము కేంద్రంలో తిరిగి అధికారంలోకి వస్తే, ఆర్‌ఎస్‌ఎస్‌ను కచ్చితంగా నిషేధిస్తాం. గతంలో ఇందిరా గాంధీ గారు కూడా ఆ పని చేయలేదా? వారు కేవలం చట్టాన్ని అనుసరిస్తున్నట్లు పైకి కనిపిస్తారు. కానీ వారి అసలు ఉద్దేశాలు వేరు" అని అన్నారు. శాసనసభ్యుల పని చట్టాలు చేయడమని, తాము రాజ్యాంగానికి అతీతంగా ఎలాంటి చర్యలు తీసుకోమని ఆయన స్పష్టం చేశారు. ఆర్‌ఎస్‌ఎస్‌కు అందిన రూ. 250 కోట్ల నిధులపై ఆయన అనుమానాలు వ్యక్తం చేశారు. ఆ నిధులు ఎక్కడి నుంచి వచ్చాయో తేల్చేందుకు తప్పనిసరిగా దర్యాప్తు జరపాలని ఆయన డిమాండ్ చేశారు.

## తెలుగు రాష్ట్రాలకు వర్ష సూచన.. మరో మూడు రోజులు వానలే!

బంగాళాఖాతంలో అల్పపీడనం.. కొనసాగుతున్న ఆవర్తనం

తెలంగాణలోని 19 జిల్లాలకు

మోస్తరు నుంచి భారీ వర్ష సూచన

ఉత్తరాంధ్ర జిల్లాల్లో

పలుచోట్ల భారీ వానలు పడే అవకాశం

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 01)

సముద్రంలోకి వెళ్లొద్దని మత్స్యకారులకు స్పష్టమైన ఆదేశాలు బంగాళాఖాతంలో ఏర్పడిన వాతావరణ పరిస్థితుల కారణంగా



తెలుగు రాష్ట్రాల్లో రానున్న మూడు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. ఇప్పటికే -మిగతా 2లో

## జగన్, వైసీపీ డ్రామాలను యువత గమనించాలి

కూటమి ప్రభుత్వం వచ్చాక 9 లక్షల కోట్ల పెట్టుబడులపై ఒప్పందాలు

డీఎస్సీ, పోలీసు నియామకాలతో పాటు భారీగా ప్రైవేటు ఉద్యోగాల కల్పన

నైపుణ్యాభివృద్ధి కోసం రూ. 1,210 కోట్లు కేటాయించిన ప్రభుత్వం

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 01)

గత ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో పరిశ్రమలు రాకపోగా, ఉన్నవి కూడా తరలిపోవడంతో తీవ్రమైన నిరుద్యోగ సమస్య తలెత్తిందని, దాని ఫలితంగా సుమారు 2,400 మంది యువత ఆత్మహత్య చేసుకున్నారని ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఛైర్మన్ దీపక్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. కూటమి ప్రభుత్వం యువతకు మేలు చేస్తుంటే ఓర్వలేక వైసీపీ నాయకులు వారిని రెచ్చగొట్టే కార్యక్రమాలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. వైసీపీ మూకల అసత్య ప్రచారాలు నమ్మి జీవితాలను నాశనం చేసుకోవద్దని, యువత భవిష్యత్‌కు ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఆయన భరోసా ఇచ్చారు.



### జగన్ పాలనలో యువతకు తీరని ద్రోహం

గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రం అన్ని విధాలా నష్టపోయిందని దీపక్ రెడ్డి విమర్శించారు. "ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ఇస్తామని చెప్పి జగన్ నిరుద్యోగులను నిలువునా ముంచారు. ఆయన పాలనలో లక్షా 80 వేల కోట్ల పెట్టుబడులు రాష్ట్రాన్ని వీడిపోయాయి. సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ కంపెనీలతో పాటు చివరకు ఒక అండర్‌వేర్ కంపెనీని కూడా తరిమికొట్టారు. జగన్ ఒక ఆర్థిక ఉగ్రవాది అని వెళ్లిపోయిన కంపెనీలే అంటున్నాయి" అని ఆయన ఆరోపించారు. కేంద్రం చెప్పినా వినకుండా విద్యుత్ ఒప్పందాలు రద్దు చేసి, దాదాపు రూ. 12,250 కోట్లు -మిగతా 2లో

## పట్టాభిరామ్ గారి మృతి దిగ్భ్రాంతికి గురి చేసింది: నారా లోకేశ్

ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు

బీవీ పట్టాభిరామ్ కన్నుమూత

గుండెపోటుతో ఆసుపత్రిలో

చికిత్స పొందుతూ తుదిశ్వాస

ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన నారా లోకేశ్

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 01)

ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి డాక్టర్ బీవీ పట్టాభిరామ్ కన్నుమూశారు. గుండెపోటుతో ఆసుపత్రిలో చేరిన ఆయన, చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. మెజీషియన్, హిప్నాటిస్టు, రచయిత, సాఫ్ట్ స్కిల్స్ ట్రైనర్‌గా ఆయన తెలుగు ప్రజలకు సుపరిచితులు. ఆయన మరణ వార్తతో వ్యక్తిత్వ వికాస రంగంలో విషాదం నెలకొంది. పట్టాభిరామ్ మరణం పట్ల ఏపీ మంత్రి నారా లోకేష్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన అందించిన సేవలను స్మరించుకుంటూ -మిగతా 2లో

**మొదటి పేజీ తరువాయి**

# ప్రధాని మోదీ విదేశీ పర్యటన
# 8 రోజులు..5 దేశాల్లో పర్యటన!

రోజుల పాటు ఆరు దేశాల్లో పర్యటించారు. ఆ సమయంలో రష్యాతో పాటు మధ్య ఆసియా దేశాల్లో మోదీ పర్యటన కొనసాగింది. ఇకపోతే.. ఈసారి జరగనున్న సుదీర్ఘ పర్యటనలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ తొలుత జులై 2, 3 తేదీల్లో ఘనాలో పర్యటిస్తారు. దాదాపు మూడు దశాబ్దాల తర్వాత ఘనాలో భారత ప్రధాని పర్యటించడం ఇదే ప్రథమం. ఈ పర్యటన సందర్భంగా మోదీ.. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక భాగస్వామ్యాన్ని సమీక్షించనున్నారు. ఆర్థిక, ఇంధన, రక్షణ సహకారం తదితర అంశాలపై ఆ దేశాధ్యక్షుడితో చర్చిస్తారని విదేశాంగ శాఖ తెలిపింది. అనంతరం ప్రధాని ట్రినిడాడ్ అండ్ టొబాగొలలో జులై 3, 4 తేదీల్లో పర్యటించనున్నారు. 1999 తర్వాత ఈ దేశంలో భారత ప్రధాని పర్యటించడం ఇదే తొలిసారి. అనంతరం జులై 4న అర్జెంటీనాకు వెళ్లనున్న ప్రధాని మోదీ.. 5వ తేదీ వరకు అక్కడే పర్యటిస్తారు. రక్షణ, వ్యవసాయం, మైనింగ్, చమురు, గ్యాస్, పునరుత్పాదక ఇంధనం, వాణిజ్యం, పెట్టుబడులు వంటి కీలక రంగాల్లో ఇరు దేశాల భాగస్వామ్యాన్ని మరింత పెంపొందించే అంశంపై అర్జెంటీనా అధ్యక్షుడు జేవియర్ మిలేతో విస్తృత చర్చలు జరుపుతారు. ప్రధాని ద్వైపాక్షిక పర్యటన భారత్, అర్జెంటీనా మధ్య బహుముఖ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింతగా బలోపేతం చేస్తుందని విదేశాంగ శాఖ ఓ ప్రకటనలో పేర్కొంది.

అనంతరం బ్రెజిల్‌లో 5నుంచి 8వ తేదీ వరకు ప్రధాని మోదీ పర్యటిస్తారు. బ్రెజిల్‌లోని రియో వేదికగా జరగనున్న 17వ బ్రిక్స్ సదస్సులో పాల్గొని ప్రపంచంలో పలు అంశాలపై అభిప్రాయాలను పంచుకోనున్నారు. ప్రపంచ పాలనా సంస్కరణలు, శాంతి, కృత్రిమ మేధస్సును బాధ్యతాయుతంగా ఉపయోగించడం, వాతావరణం, ప్రపంచ ఆరోగ్యం, ఆర్థిక అంశాలతో పాటు పలు కీలక అంశాలను ప్రస్తావించే వకాశం ఉంది. అలాగే, ఈ సదస్సు నేపథ్యంలోనే పలువురు దేశాధినేతలతో ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించే అవకాశం ఉంది. అనంతరం 9న నమీబియాకు వెళ్లి.. ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు. నమీబియా పార్లమెంటులోనూ ప్రధాని ప్రసంగించే అవకాశం ఉన్నట్లు సమాచారం. నమీబియాలో ప్రధాని పర్యటన ఆ దేశంతో భారత్‌కు ఉన్న బహుముఖ, లోతైన చారిత్రక సంబంధాలను పునరుద్ఘాటిస్తోందని విదేశాంగ శాఖ పేర్కొంది.

# గిరిజన గురుకులాల్లో ఔట్‌సోర్సింగ్ బోధనా సిబ్బంది వేతనాలు పెంపు

దీంతో పీజీటీల వేతనాలు రూ. 25వేల నుంచి రూ.31,250కి పెరిగాయి. అరకు వ్యాలీ బాలుర స్పోర్ట్స్ స్కూల్‌లో కోచ్ వేతనాన్ని రూ. 25వేల నుంచి రూ. 31,250కి పెంచింది. అసిస్టెంట్ కోచ్ వేతనాలు రూ.22వేల నుంచి రూ.27,500కు పెంచుతూ గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు.

# మెడికల్ సీటు ఇప్పిస్తామని సజ్జల సన్నిహితులు మోసం చేశారు.. మంత్రి లోకేశ్‌కు ఫిర్యాదు

తాడేపల్లి మండలం కుంచనపల్లికి చెందిన మన్నె సుబ్బారావు ఫిర్యాదులో పేర్కొన్నారు. తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.దీంతో పాటు మరికొన్ని ఫిర్యాదులు కూడా మంత్రికి అందాయి. మంగళగిరి నియోజకవర్గం కంతేరులో తమ కుటుంబానికి చెందిన వ్యవసాయ భూమిని విక్రయించగా.. బాకీ ఉన్న నగదు ఇవ్వకుండా వేధిస్తున్నారని ఉండవల్లికి చెందిన విజయలక్ష్మి మంత్రికి తెలిపారు. గ్రామానికి చెందిన విష్ణు, రాము తమపై దౌర్జన్యానికి దిగుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.స్పైనల్ మస్క్యులర్ ఆట్రోఫీ అనే ప్రాణాంతక జన్యు వ్యాధితో బాధపడుతున్న తమ 9 నెలల బాలుడికి వైద్యసాయం అందించి చిన్నారి ప్రాణాలు కాపాడాలంటూ ఎన్టీఆర్ జిల్లా పుట్రేల గ్రామానికి చెందిన జొన్నాడ సాయిరాం కోరారు. రూ.కోట్ల ఖరీదు చేసే ఇంజక్షన్ చేయించాలని.. ప్రభుత్వం తరపున వైద్యసాయం అందించి తమ చిన్నారిని కాపాడాలని విజ్ఞప్తి చేశారు. అభ్యర్థనలను పరిశీలించిన లోకేశ్.. ప్రతి ఒక్కరికీ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

# సహజంగానే మనిషి ఆయుర్దాయం 150-200 ఏళ్లు

2002లో వచ్చిన 'కాంటా లగా' రీమిక్స్ సాంగ్‌తో కుర్రకారు మదిని దోచిన షఫాలీ జరివాలా ఒక్కసారిగా ఫేమ్ అయ్యారు. షఫాలీ గత శుక్రవారం రాత్రి అస్వస్థతకు గురవడంతో ఆమె భర్త పరాగ్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. కార్డియాక్ అరెస్టుతో ఆమె మృతి చెందినట్లు తొలుత వార్తలు వచ్చినప్పటికీ.. కుటుంబసభ్యులు దాన్ని ధ్రువీకరించలేదు. ఈ క్రమంలో ఆమె యాంటీ ఏజింగ్ ట్యాబ్లెట్లు సహా పలు రకాల మందులను తీసుకున్నట్లు పోలీసులు దర్యాప్తులో గుర్తించారు. ఆస్పత్రికి తరలించే ముందు ఖాళీ కడుపుతో ట్యాబ్లెట్లను తీసుకోవడం వల్లే షఫాలీకి రక్తపోటు తగ్గిపోయి ఉండొచ్చని వెల్లడించారు.

# జగన్, వైసీపీ డ్రామాలను యువత గమనించాలి

వినియోగించుకోకుండానే సంస్థలకు చెల్లించారని గుర్తు చేశారు. పోలవరం పనులు ఆపడం వల్ల రాష్ట్రానికి సుమారు రూ. 2 లక్షల కోట్ల నష్టం వాటిల్లిందని, ఈ మొత్తం గత ఐదేళ్లలో జగన్ డీబీటీ ద్వారా ఇచ్చిన దానికి సమానమని అన్నారు.

**కూటమి పాలనలో ఉద్యోగాల వెల్లువ**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే యువత భవిష్యత్‌పై దృష్టి సారించిందని దీపక్ రెడ్డి తెలిపారు. "ఇప్పటికే దాదాపు 9 లక్షల కోట్ల పెట్టుబడులపై పలు కంపెనీలతో ఒప్పందాలు జరిగాయి. కొన్ని సంస్థలు పనులు కూడా ప్రారంభించాయి. డీఎస్సీ ద్వారా 16,346 ఉపాధ్యాయ పోస్టులు, 6,100 పోలీసు ఉద్యోగాలను భర్తీ చేస్తున్నాం. సీడాప్, ఏపీఎస్ఎస్‌డీసీ ద్వారా ఇప్పటివరకు 82,736 మందికి ఉద్యోగాలు కల్పించాం. మరో రెండు నెలల్లో శిక్షణ పొందుతున్న 30 వేల మందికి కూడా ఉద్యోగాలు వస్తాయి" అని ఆయన వివరించారు. ఇన్ఫోసిస్‌తో ఒప్పందం చేసుకొని 2 లక్షల మంది యువతను విదేశాలకు పంపేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు.

**నైపుణ్యాభివృద్ధికి పెద్దపీట**

యువతలో నైపుణ్యాలు పెంచేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని దీపక్ రెడ్డి అన్నారు. "2024-25 సంవత్సరానికి నైపుణ్యాభివృద్ధి కోసం రూ. 1,210 కోట్లు కేటాయించాం. లెర్నింగ్, స్కిల్లింగ్, జాబ్స్ అన్నీ ఒకేచోట ఉండేలా 'నైపుణ్యం' అనే కొత్త పోర్టల్‌ను త్వరలో ప్రారంభించబోతున్నాం. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 100 స్కిల్ సెంటర్లు, 485 కళాశాలల్లో ఎంప్లాయిబిలిటీ స్కిల్ సెంటర్లు నడుస్తున్నాయి. కియా, హ్యుందాయ్ వంటి 162 పెద్ద కంపెనీలతో ఒప్పందాలు చేసుకొని విద్యార్థులకు ఇండస్ట్రీలో శిక్షణ ఇప్పిస్తున్నాం" అని ఆయన తెలిపారు. గతంలో టీడీపీ ఇచ్చిన 6 లక్షల యువనేస్తం పథకాన్ని వైసీపీ ఎగ్గొట్టిందని, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకుండా విద్యార్థులను మోసం చేసిందని దీపక్ రెడ్డి ఆరోపించారు. విదేశీ విద్య పథకానికి అంబేద్కర్ పేరు తొలగించి, ఆ పథకాన్ని నిర్వీర్యం చేశారని విమర్శించారు. ఏపీపీఎస్సీని భ్రష్టు పట్టించి అర్హులకు అన్యాయం చేశారని, రాష్ట్రాన్ని గంజాయి, మద్యంతో నింపారని మండిపడ్డారు. యువత ప్రభుత్వ అవకాశాలను అందిపుచ్చుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని, వైసీపీ నేతల మాటలు నమ్మి కేసులపాలు కావద్దని ఆయన హితవు పలికారు.

# తెలుగు రాష్ట్రాలకు వర్ష సూచన.. మరో మూడు రోజులు వానలే!

కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనానికి తోడు, ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉండటంతో పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడొచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ మేరకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు వేర్వేరుగా హెచ్చరికలు జారీ చేశారు.

# పట్టాభిరామ్ గారి మృతి దిగ్భ్రాంతికి గురి చేసింది: నారా లోకేశ్

సోషల్ మీడియా వేదికగా నివాళులర్పించారు. "ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు, మెజీషియన్ బీవీ పట్టాభిరామ్ గారి మృతి తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. మెజీషియన్‌గా, హిప్నాటిస్టుగా, సాఫ్ట్ స్కిల్స్ ట్రైనర్‌గా బీవీ పట్టాభిరామ్ ఎనలేని సేవలు అందించారు. వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను" అని లోకేష్ తన ఎక్స్ ఖాతాలో పేర్కొన్నారు.పట్టాభిరామ్ కేవలం వ్యక్తిత్వ వికాస నిపుణుడిగానే కాకుండా రచయితగానూ విశేష కీర్తిని గడించారు. తెలుగుతో పాటు ఇంగ్లీష్, కన్నడ, తమిళ భాషల్లోనూ ఆయన అనేక పుస్తకాలు రచించారు. ఒత్తిడిని జయించడం, ఆత్మవిశ్వాసం, మానవ సంబంధాలు వంటి అంశాలపై భారత్‌తో పాటు అమెరికా, ఆస్ట్రేలియా, సింగపూర్ వంటి పలు దేశాల్లో వేలాది వర్క్‌షాపులు నిర్వహించి లక్షలాది మందిలో స్ఫూర్తి నింపారు. హిప్నోసిస్‌పై ఆయన చేసిన కృషికి గాను ఫ్లోరిడా విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్‌తో సత్కరించింది. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి పీహెచ్‌డీ పట్టా పొందిన ఆయన, సైకాలజీ, ఫిలాసఫీ, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్లలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తిచేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే), రాష్ట్ర పోలీసు అకాడమీ, షార్ శ్రీహరికోట, డీఆర్‌డీఎల్, భారత్ డైనమిక్స్, ఎన్ఐఆర్‌డీ సహా అనేక ప్రతిష్ఠాత్మక ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలకు ఆయన గౌరవ సలహాదారుగా సేవలు అందించారు. ఆయన మృతి వ్యక్తిత్వ వికాస రంగానికి తీరని లోటని పలువురు ప్రముఖులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు.

# గిరిజన భవనాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం

**జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా**





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 1)

ఒంగోలు నగరంలోని గిరిజన భవనాన్ని ఆయా సామాజిక వర్గాల సంస్కృతి ప్రతిబింబించేలా అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా చెప్పారు. మంగళవారం ఆమె ఈ భవనాన్ని సందర్శించారు. ప్రాంగణం మొత్తం కలియతిరిగి ఇందులోని వసతులను పరిశీలించారు. వాటి స్థితిగతులను జిల్లా గిరిజన సంక్షేమ అధికారి వరలక్ష్మి ఈ సందర్భంగా కలెక్టరుకు వివరించారు.

మున్సిపాలిటీ నుంచి నీటి కనెక్షన్ కావాల్సి ఉన్నదని, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని, భవనములో ఏసీలు, ఇతర ఫర్నిచర్ అవసరం ఉన్నదని చెప్పారు. అదేవిధంగా భవనం వెనక వైపునకు జీజీహెచ్ ( రిమ్స్ ) ప్రాంగణంలో నుంచి ప్రవేశించేలా ఒక గేటును కూడా ఏర్పాటు చేయాల్సి ఉంటుందని తెలిపారు. వీటికి సంబంధించిన వివరాలను కలెక్టరుకు అందించారు. దీనిపై ఆమె స్పందిస్తూ ఆగస్టు 9వ తేదీన ప్రపంచ ఆదివాసుల దినోత్సవం ఉన్నదని, ఈలోగా ఈ భవనాన్ని ఆధునీకరించి అవసరమైన మౌలిక సదుపాయాలు పూర్తిస్థాయిలో కల్పించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పూర్తిస్థాయిలో మౌలిక వసతులు సమకూర్చిన తరువాత ప్రైవేటు కార్యక్రమాలకు కూడా ఈ భవనాన్ని అద్దెకు ఇవ్వడం ద్వారా నిర్వహణకు అవసరమైన ఆదాయం వచ్చేలా చర్యలు తీసుకోవాలని గిరిజన సంక్షేమ అధికారిని కలెక్టరు ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట డ్వామా పి.డి. జి.జోసఫ్ కుమార్, గనుల శాఖ డి డి రాజశేఖర్, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, మున్సిపల్ ఇంజనీర్ ఐసయ్య, ఏపీఈడబ్ల్యూఐడిసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భాస్కర్ బాబు, తహసిల్దార్ మధుసూదన్‌రావు, ఇతర అధికారులు ఉన్నారు.

# ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, జులై 1)

జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా పశ్చిమ ప్రాంత ప్రాణదాత రవీంద్ర, ఉదయ్ సూపర్ స్పెషాలిటీ అధినేత ప్రముఖ వైద్యులు డాక్టర్ మన్నే రవీంద్రకి జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా ముస్లిం యూత్ సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ షేక్ ఇస్మాయిల్ శుభాకాంక్షలు తెలిపారు. ఇస్మాయిల్ మాట్లాడుతూ పశ్చిమ ప్రాంతంలో 40 సంవత్సరాల నుంచి నిస్వార్థంగా ఎంతో మంది పేద ప్రజలకు సేవలు చేస్తూ వారి ప్రాణాలు కాపాడుతున్న ప్రముఖ వైద్యులు మన్నే రవీంద్రకి ఈరోజు జాతీయ వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం చాలా సంతోషకరంగా ఉంది అని చెప్పారు. అలాగే డా" మన్నే రవీంద్ర సేవాస్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని సమాజంలో ప్రతి ఒక్కరు నడవాలని కోరారు. ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం రవీంద్ర , ఉదయ్ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ ప్రముఖ వైద్యులు డాక్టర్ సందీప్‌కి జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం యూత్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ షేక్ ఇస్మాయిల్, ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం ప్రభుత్వ ఏరియా హాస్పటల్ సూపరింటెండ్ డాక్టర్ యదిద్యకి జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

**CHANGE OF NAME**

I, **KAKUMANI NAGA SAI MANI LAKSHMI NAVYASRI**, D/o. **KAKUMANI KIRAN KUMAR**, resident of D.No.10-115-2, Viswanadhapuram, Podili, Prakasam - 523240. A.P. I have changed my name as **KAKUMANI NAVYASRI**, D/o. **KAKUMANI KIRAN KUMAR,** Hereafter my name is know as **KAKUMANI NAVYASRI.**

# ఎన్టీఆర్ భరోసా పింఛన్లతో పేదలకు ఆర్థిక భద్రత
# సామాజిక పింఛన్లకు ఏడాదికి రూ.34 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం

**పొగాకు రైతుల కోసం త్వరలో కొరిశపాడులో కొనుగోలు కేంద్రం**

**కూటమి ప్రభుత్వం హయాంలో ప్రతీ గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణం**

**ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్**




(షణ్ముఖ వెలుగు, అద్దంకి, జులై 1)

ఎన్టీఆర్ భరోసా పింఛన్లతోనే బడుగు, బలహీన వర్గాలకు ఆర్థిక భద్రత లభిస్తుందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. అద్దంకి నియోజకవర్గ పరిధిలోని కొరిశపాడు మండలం దైవాలరావూరు గ్రామంలో మంగళవారం నాడు ఇంటింటికీ వెళ్లి ఎన్టీఆర్ సామాజిక పెన్షన్లను మంత్రి గొట్టిపాటి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలో ఆయన పలు అభివృద్ధి పనుల ప్రారంభం, శంకుస్థాపన చేశారు. కొరిశపాడు మండల పరిధిలో రూ.50 లక్షలతో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్ లను ప్రారంభించిన మంత్రి గొట్టిపాటి అనంతరం జల జీవన్ మిషన్ కింద రూ.86.80 లక్షల నిధులతో చేపట్టబోయే తాగునీటి సరఫరా పథకానికి శంకుస్థాపన చేశారు. మండలంలోని పలు ప్రాంతాల్లో పర్యటించిన ఆయన స్థానికులతో మాట్లాడి... కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం మేనిఫెస్టో ప్రకారం అధికారంలోకి వచ్చిన తరువాత దీపం పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్ అర్హులకు అందిస్తున్నామని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. ఎన్నికల్లో చెప్పిన విధంగా ఒక్కొక్క హామీని అమలు చేస్తూ... ప్రభుత్వం ముందుకెళ్తుందని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. తాజాగా ప్రభుత్వం తల్లికి వందనం పథకం కింద చదువుకునే పిల్లలు ఉన్న తల్లుల ఖాతాల్లో డబ్బును జమచేసిందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు. గత ప్రభుత్వ విధానాలతో రాష్ట్ర ఖజానా పై ఆర్థిక భారం పడినా...





ఇచ్చిన మాటకు కట్టుబడి కూటమి ప్రభుత్వం సామాజిక పింఛన్లను భారీగా పెంచి అర్హులందరికీ అందిస్తోందని చెప్పారు. దాదాపు 63 లక్షల మంది లబ్ధిదారుల పింఛన్ల పంపిణీకి ఏడాదికి సుమారు రూ.34 వేల కోట్లు కూటమి ప్రభుత్వం ఖర్చు చేస్తుందని అన్నారు. అదే విధంగా గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో గుంతలతో శిథిలమైన రోడ్ల దుస్థితి అందరికీ తెలసిందేనన్న గొట్టిపాటి... కొత్త ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలల వ్యవధిలోనే రూ. 860 కోట్ల రూపాయిలతో గ్రామీణ ప్రాంతాల్లోనూ సీసీ రోడ్లు, తారు రోడ్లను కూడా నిర్మించినట్లు చెప్పారు. రైతుల విషయంలోనూ సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ఆర్థిక భరోసా, మద్దతు ధర వంటి అనేక సానుకూల నిర్ణయాలు తీసుకుందన్నారు. ఇటీవల కాలంలో పొగాకు రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారని వారి సమస్యల నుంచి అధిగమించేందుకు అద్దంకి నియోజకవర్గ పరిధిలోని కొరిశపాడులో త్వరలోనే పొగాకు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తామని మంత్రి గొట్టిపాటి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కూటమి నేతలతో పాటు అధికారులు పాల్గొన్నారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# రూ.10 కోట్ల స్థలం అక్రమ రిజిస్ట్రేషన్

### పోలీసుల అదుపులో నిందితులు - పరారీలో మరి కొంత మంది
### ఎస్పీ, కలెక్టర్ కు ఎమ్మెల్యే ఉగ్ర ఫిర్యాదు





(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జులై 1)
అక్రమంగా ఓ స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేసుకున్న సంఘటనలో కనిగిరి ప్రాంతానికి చెందిన పలువురు పోలీసుల అదుపులో ఉన్నారు. వివరాల్లోకి వెళితే స్థానిక ఆర్టీసి డిపో డౌన్‌లోని లాడ్జీకి వెనుక భాగాన సర్వే నెం. 301, 302లో 4,537 చదరపు గజాల ఖాళీ స్థలాన్ని 14 మంది అక్రమంగా జి పి చేయించుకున్నారు. సింగరాయకొండ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఈ అక్రమ జి పి జరిగింది. రూ.10 కోట్ల విలువ చేసే ఈ స్థలం పై కన్నేసిన పలువురు ఆర్ఎస్ఆర్‌లో చలువాది ఇంటి పేరున్న వారి పేర్లతో ఈ స్థలం ఉండడంతో కొనకనమిట్ల మండలం గొట్లగట్టు గ్రామానికి చెందిన చలువాది వెంకట కన్యాకుమారి, చలువాది అంజలిలకు కేవలం రూ.2 లక్షల చొప్పున ఇచ్చి మీ వారసుల స్థలమని జి పి చేయించారు. అయితే ఆ జి పి రిజిస్ట్రేషన్ కనిగిరి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వచ్చింది. కనిగిరి సబ్ రిజిస్ట్రార్ కూడా గుడ్డిగా ఆమోదం తెలిపారు. కనిగిరి పరిసర ప్రాంతాలకు చెందిన 14 మంది ఈ స్థలాన్ని జి పి చేయించుకున్నారు. అయితే వారిలో ఇద్దరు వారి భార్యల పేరు 100 అంకణాల స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయించారు. ఖాళీ స్థలం రిజిస్ట్రేషన్ కావాలంటే మున్సిపల్ అధికారులు విఎల్‌టి ఇచ్చారు. గతంలో ఈ స్థలం పై రిజిస్ట్రేషన్‌లు జరిగినా ఆర్ఎస్ఆర్ ఆధారంగా ఇప్పుడు స్థలం జి పి చేయడం, ఆ తర్వాత కొంత స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయడంలో మున్సిపల్, రిజిస్ట్రేషన్ అధికారుల పాత్ర ఉండడంతో వారి పై కూడా చర్యలు తీసుకునే అవకాశాలు ఉన్నాయి. అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిలో 7 మందిని శ్రీశైలంలో కనిగిరి పోలీసులు అదుపులోకి తీసుకుని మంగళవారం రాత్రి కనిగిరి స్టేషన్‌కు తరలించారు. మరి కొంత మంది నిందితులు పరారీలో ఉన్నట్లు తెలుస్తోంది. నిందితుల్లో ఎక్కువ మంది టీడీపీ నాయకులు కావడం గమనార్హం. వారిలో హనుమంతునిపాడు మండలానికి చెందిన ఓ సర్పంచ్ కూడా ఉన్నారు.

**ఎస్పీ, కలెక్టర్‌కు ఎమ్మెల్యే ఉగ్ర ఫిర్యాదు...**
రూ.10 కోట్ల విలువైన ఆ స్థలం అక్రమ రిజిస్ట్రేషన్ పై డిసిఎంఎస్ ఛైర్మన్ శ్యామల కాశిరెడ్డి ప్రమాణస్వీకారం రోజున ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ కు స్వయంగా ఫిర్యాదు చేశారు. ఏ పార్టీకి చెందిన వారైనా అక్రమ రిజిస్ట్రేషన్‌ల పై కఠిన చర్యలు తీసుకోవాలని వారిని ఎమ్మెల్యే కోరారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ ఆదేశాల మేరకు స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి నిందితులను అదుపులోకి తీసుకున్నారు. బుధవారం నిందితులను అరెస్టు చూపి కోర్టుకు హాజరుపరిచే అవకాశాలున్నాయి. కాగా భూ అక్రమార్కులు ఏ పార్టీ వారైనా సహించేది లేదని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి హెచ్చరించారు.

# న్యాయం కోసం ఏడాదిగా నడిచిన వృద్ధుడి కన్నీటి గాథ?

### అధికారుల నిర్లక్ష్యంతో పంటా, గృహం కోల్పోయిన 80 ఏళ్ల పునుగోటి కొండారెడ్డి

(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, జులై 1)
"న్యాయం చేయండి సార్... కేసు కట్టి పుణ్యం కట్టుకోండి" అంటూ కన్నీటి పర్యంతమవుతూ మొరపెట్టుకుంటున్నాడు కొనకనమిట్ల మండలం నాగరాజకుంట గ్రామానికి చెందిన 80 ఏళ్ల వృద్ధుడు. ప్రాణం మిగిలినంత వరకూ ప్రభుత్వ ఆస్తిని కాపాడుకునేందుకు పోరాటం చేస్తోన్న వృద్ధుడి కథ వినగానే ఎవరికైనా హృదయం కరిగిపోవాల్సిందే. కొనకనమిట్ల మండలం నాగరాజుకుంట గ్రామానికి చెందిన పునుగోటి కొండారెడ్డి అనే వృద్ధుడికి ఇందిరమ్మ హయాంలో ప్రభుత్వం రెండు ఎకరాల అసైన్మెంట్ భూమిని పట్టా రూపంలో ఇచ్చింది. అదే కాకుండా, తన సొంత డబ్బుతో కొన్న ఇంటి స్థలం కూడా అతని జీవిత పునాది అయ్యింది. కానీ ఈ రెండు సంపదలను ఆయన బంధువులే ఆక్రమించారు. అడిగితే ఆయనపై, ఆయన భార్యపై దాడికి కూడా పాల్పడ్డారు. ఈ దాడి 2025 జనవరి 17న జరగగా, కొండారెడ్డి దంపతులు కొనకనమిట్ల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందారు. తర్వాత పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినా... కేసు నమోదు కాకపోవడంతో ఆయన ఎన్నో సార్లు పోలీస్ స్టేషన్ చుట్టూ తిరిగారు. తిరుగుతూ తిరుగుతూ చివరికి ఆయన ఒంగోలు జిల్లాలోని ఎస్పీ కార్యాలయాన్ని ఆశ్రయించారు. ప్రజా ఫిర్యాదుల వేదికలో స్వయంగా హాజరై బాధను వెల్లడించారు. అయితే గతంలో పనిచేసిన ఎస్పై, "ఎస్పీ కార్యాలయం నుండి ఫిర్యాదు కాపీ రాలేదు" అని నిర్లక్ష్యంగా స్పందించారు. ప్రస్తుతం పనిచేస్తున్న పోలీస్ అధికారిని కూడా కలిసినా... ఇప్పటికీ కేసు నమోదు కాకపోవడంతో వృద్ధుడు విచారం వ్యక్తం చేస్తున్నారు.





**బాధితుడి మాటల్లోనే చెప్పాలంటే :** "పేదవాడిననే కాదు సార్... అందుకే పట్టించుకోవడంలేదు.." అని వేదనతో చెప్పారాయన. ఇటీవలే బాధితుడు కనిగిరి ఆర్డీఓను కలసి, తన అసైన్మెంట్ భూమిని తిరిగి తన పేరుతో ఆన్లైన్ చేయాలని లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు. రెవెన్యూ అధికారులు సహకరించి ఆయన బంధువుల పేరుతో భూమిని ఆన్లైన్ చేయడం బాధాకరం.

**వృద్ధుడి పోరాటం :** ప్రభుత్వం ఇచ్చిన భూమిని కాపాడుకునేందుకు 80 ఏళ్ల వృద్ధుడు న్యాయం కోసం ఏడాది కాలంగా తిరుగుతున్నా అధికారుల నిర్లక్ష్యం వల్ల ఒక్క చర్య కూడా లేకపోవడం అత్యంత దురదృష్టకరం. ఈ వ్యవహారాన్ని మానవీయ కోణంలో పరిశీలించి, బాధితుడికి వెంటనే న్యాయం జరగాల్సిన అవసరం ఉంది. రెవెన్యూ, పోలీస్ శాఖలు బాధ్యతతో స్పందించి భూమి తిరిగి అప్పగించి, దాడిపై కేసు నమోదు చేసి న్యాయబద్ధంగా ముందుకెళ్లాలి. ఈ సంఘటన వ్యవస్థపై నమ్మకాన్ని దెబ్బతీసేలా ఉండటమే కాకుండా, పేద ప్రజలకు ప్రభుత్వం ఇచ్చిన హక్కులను రక్షించడంలో ఇంకా ఎంతదూరం వెళ్ళాలో స్పష్టంగా చూపుతోంది.

# "నా అనుమతి లేకుండా భార్యకు కుటుంబ నియంత్రణ !

### యర్రగొండపాలెం ప్రభుత్వ ఆసుపత్రిలో దారుణం

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, జులై 1)
యర్రగొండపాలెం ప్రభుత్వ ఆసుపత్రిలో ఒక మహిళ అనుమతి లేకుండా కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్స జరగడం తీవ్ర కలకలం రేపుతోంది. ఈ ఘటనపై బాధిత కుటుంబ సభ్యులు ఆసుపత్రి ఎదుట ఆందోళనకు దిగారు. వైద్యం కోసం వచ్చిన కుటుంబానికి కుటుంబ విరుద్ధ నిర్ణయం తీసుకున్న వైద్యులు మానవీయతను తలదన్నారని పలువురు మండిపడుతున్నారు.

**పూర్తి వివరాలు ఇలా...** యర్రగొండపాలెం మండలం నర్సాయిపాలెం గ్రామానికి చెందిన రిబ్కా అనే మహిళకు పురిటినొప్పులు రావడంతో ఆమె భర్త అమోస్, ఆమెను యర్రగొండపాలెం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చాడు. వైద్యులు ఆమెను పరీక్షించిన అనంతరం సిజేరియన్ ద్వారా ప్రసవం చేయాల్సిన అవసరం ఉంది అని తెలిపారు. కుటుంబ సభ్యుల అనుమతితో డెలివరీ జరిగింది. రిబ్కా ఆడబిడ్డకు జన్మనిచ్చింది. అయితే ఆ తర్వాత నర్సులు రిబ్కాకు కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్స (ట్యూబెక్టమీ) చేయాలని సూచించారు. దీనిపై భర్త అమోస్ ఖచ్చితంగా నిరాకరించాడు. "మాకు ఇంకా పిల్లలు కావాలి, ఫ్యామిలీ ప్లానింగ్ వద్దు" అని స్పష్టంగా చెప్పినా, వైద్యులు విధిగా ఆపరేషన్ చేశారని అమోస్ వాపోతున్నారు.

**నా భార్య భవిష్యత్తును నాశనం చేశారు...** "వద్దనంటేనూ మా భార్యకు ఆపరేషన్ చేశారు. మేము ఇంకా సంతానాన్ని కోరుకుంటున్నాం. నా భార్య భవిష్యత్తు మీద వైద్యులు గాయపరచారు. వాళ్లపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి," అంటూ అమోస్ గట్టిగా డిమాండ్ చేస్తున్నాడు.

**వైద్యుల వివరణ...** దీని గురించి స్పందించిన వైద్యులు మాత్రం, "మేము కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయబోతున్నట్లు కుటుంబ సభ్యులకు ముందుగానే తెలియజేశాం. వారి అంగీకారంతోనే ఆపరేషన్ చేశాం" అంటూ వివరణ ఇచ్చారు. అయితే అమోస్ మాత్రం తాను ఎలాంటి అంగీకార పత్రంకీ సంతకం పెట్టలేదని, అంతిమంగా బాధితుల అభిప్రాయాన్ని పట్టించు కోకపోవడం వైద్యుల ఘోర తప్పిదంగా అభివర్ణించారు. (తరువాయి 4లో...)





# కులదూషణకు పాల్పడిన ఎక్సైజ్ ఎస్ఐను అరెస్ట్ చేయాలి

దళిత మహిళ అధికారి పట్ల ఎస్ఐ వ్యవహరించిన తీరు హేయమైన చర్య
ఎస్ఐను ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ కింద అరెస్టు చేయాలి
లేకుంటే ఆందోళన బాట పడతాం
ఎక్సైజ్‌శాఖ ఈఎస్‌కు విన్నవించిన సుజన్ మాదిగ, నీలం నాగేంద్రం
నేడు ఎక్సైజ్ శాఖ కమిషనర్, డైరక్టర్‌లు ఒంగోలు రాక
వారిని కలిసి విషయాన్ని విన్నవించనున్న దళిత నేతలు

4



# అక్రమాలు చేసిన వారిని అరెస్టు చేస్తే రెడ్ బుక్ పాలన అంటారా...

సంపూర్ణ మద్య నిషేధం అని చెప్పి అధికారంలోకి వచ్చి
నాసిరకం మద్యం అమ్మింది మీరు కాదా
మద్యం మాటన కోట్లు దోచుకోలేదా
ఐదేళ్ల పాలనలో ఒక్క ప్రాజెక్టు అయినా కట్టారా
వెయ్యి రూపాయలు పింఛన్ పెంచటానికి ఐదేళ్లు కావాలా
వైసీపీ నేతలపై దామచర్ల ఫైర్
నేటి నుండి ఇంటింటికి సుపరిపాలన తొలి అడుగు
ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తాం
ఒంగోలను నంబర్ వన్ స్థానంలో నిలుపుతాం
మరో 15 సంవత్సరాలు అధికారం కూటమిదే

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 1)
అక్రమాలు చేసిన వారిని అరెస్టులు చేస్తే రెడ్ బుక్ పాలన అంటూ వైసీపీ నేతలు గగ్గోలు పెడుతున్నారని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు పేర్కొన్నారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఎన్ డి ఏ కూటమి ఆధ్వర్యంలో ఒంగోలులోని టిడిపి కార్యాలయంలో మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు మాట్లాడుతూ సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని ఒంగోలులోని 259 బూతులలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తలు రోజుకు 50 ఇళ్ల వంతున తిరిగి ప్రజలు కూటమి ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని కనుక్కొని,

# డిప్యూటీ సీఎం సభా ప్రాంగణంకు స్థలం పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కందుల, జనసేన ఇన్‌ఛార్జి ఇమ్మడి

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జులై 1)
ఈ నెల 4న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మార్కాపురం పర్యటన నేపథ్యంలో తహసీల్దార్ చిరంజీవితో కలిసి సభ ప్రాంగణాన్ని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇమ్మడి కాశీనాథ్ స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, సీఐ సుబ్బారావు, బిజెపి ఇంచార్జ్ పివి కృష్ణారావు, టౌన్, రూరల్, ఎస్ఐలు సైదు బాబు, అంకమ్మరావులు పాల్గొన్నారు.



4

4

# అక్రమాలు చేసిన వారిని అరెస్టు చేస్తే రెడ్ బుక్ పాలన అంటారా...



వారికున్న సమస్యలను గుర్తించి పరిష్కరించనున్నట్లు పేర్కొన్నారు. ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను దాదాపుగా పూర్తిగా నెరవేర్చడం జరిగిందన్నారు. ఎన్నికలలో గెలిచిన వెంటనే రూ. 3వేలు ఉన్న పింఛన్లను 4వేలు చేసి అందిస్తున్నామన్నారు. అంతేకాకుండా దీపం 2 పథకం కింద ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా అందిస్తున్నామన్నారు. ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. యువతకు రెండు లక్షల ఉద్యోగాలలో భాగంగా వివిధ కంపెనీలను, పరిశ్రమలను, పెట్టుబడులను రాష్ట్రానికి ఆహ్వానిస్తూ సఫలీకృతులమవుతున్నామన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు రాబట్టడంలో లోకేష్ బాగా శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. అలాగే అన్నా క్యాంటీన్ల ద్వారా కేవలం ఐదు రూపాయలకే మూడు పూటలా పేదలకు మంచి ఆహారాన్ని అందిస్తున్నామన్నారు. రేషన్ కార్డులను, పింఛన్లను పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తున్నామని తెలిపారు. అమ్మకు వందనం పథకం కింద ఇంట్లో ఎంత మంది విద్యార్థులు ఉంటే అంతమందికి రూ. 15 వేలు వంతున ఇస్తున్నామన్నారు. వేట నిషేధం సమయంలో మత్స్యకార కుటుంబాలను ఆదుకునేందుకు గతంలో ఇస్తున్న రూ. 10 వేలు స్థానంలో 20 వేలు ఇస్తున్నామన్నారు. అంతేకాకుండా వారికి అవసరమైన వలలు, బోట్లు, డీజిల్ వంటి వాటిని సబ్సిడీపై అందిస్తున్నామన్నారు. రాష్ట్రం ఒకవైపు అప్పుల ఊబిలో నుండి బయట పడుతూ వేగంగా అభివృద్ధి వైపు, సంక్షేమం వైపు పరుగులు తీస్తుంటే వైసీపీ నాయకులు విమర్శలు చేయటం సిగ్గుపడాల్సిన విషయం అన్నారు. వారు అధికారంలో ఉన్నప్పుడు ఏం చేశారో చెప్పకుండా కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేయడమే లక్ష్యంగా రాజకీయాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎప్పటికీ ప్రజలు వైసీపీకి 151 స్థానం నుండి 11 స్థానాలకు దిగజార్చారని, వారి విమర్శలు ఇలాగే కొనసాగితే వచ్చే ఎన్నికలలో అవి కూడా దక్కవని హితవు పలికారు. సంపూర్ణ మద్యపానం నిషేధం పేరుతో అధికారంలోకి వచ్చిన వైసిపి ఐదేళ్ల కాలంలో నాసి రకం మద్యాన్ని ప్రజలకు అంటగట్టి, ప్రజల ప్రాణాన్ని తీశారు అన్నారు. డిజిటల్ చెల్లింపులు లేకుండా, నగదు రూపంలో దోచుకొని సొత్తు అంతా జగన్ ప్యాలెస్ కు తరలించారని అన్నారు. వారి చేసిన అక్రమాలు రుజువులతో సహా నిరూపితమై అరెస్టు చేస్తుంటే రెడ్ బుక్ పాలన అంటూ గగ్గోలు పెడుతున్నారని ధ్వజమెత్తారు. మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి గన్మెన్ ఏ ఏ వాహనాలలో, ఏయే దారుల వెంట మద్యం నగదును పోలీసు వాంగ్మూలంలో ఇచ్చినా వైసీపీ నేతలు బుకాయించడం సిగ్గు పడాల్సిన విషయం అన్నారు. కక్ష సాధింపు పాలన ఎవరితో ఒకసారి గుర్తు చేసుకోవాలన్నారు. చంద్రబాబు నాయుడుకు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా అర్ధరాత్రి అరెస్టు చేసి జైలుకు పంపింది మీరు కాదా అన్నారు. కరోనా సమయంలో మాస్క్ అడిగిన నేరానికి డాక్టర్ సుధాకర్ ను పిచ్చివాడు ముద్ర వేసి చనిపోవటానికి కారణం మీరు కాదా అన్నారు. దళితుడైన డ్రైవర్ సుబ్రహ్మణ్యంను హత్య చేసి ఇంటికి పార్సిల్ పంపింది మీ పార్టీకి చెందిన ఎమ్మెల్సీ కాదా అని ప్రశ్నించారు. అచ్చం నాయుడు ను, కొల్లు రవీంద్రను, ఆర్ ఆర్ ఆర్ ను, ధూళిపాళ నరేంద్రను, అయ్యన్నపాత్రుడు ను, జెసి ప్రభాకర్ ను, బీటెక్ రవిని, చింతమనేని ప్రభాకర్ ను అక్రమంగా అరెస్టు చేసినప్పుడు ఇప్పుడు మాట్లాడుతున్న వైసీపీ నాయకులంతా ఎక్కడికి పోయారని ప్రశ్నించారు. కక్ష సాధింపు పాలన ఎవరిదో తెలుసుకోవాలన్నారు. అవినీతి ఆధారాలతోనే వైసీపీ నేతలు అరెస్ట్ అవుతున్నారని పేర్కొన్నారు. రూ. 2వేలు ఉన్న పింఛన్లు 3వేలు చేస్తానని ఎన్నికలలో హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి ఆ వెయ్యి రూపాయలు పెంచేందుకు 5ఏళ్ళు సమయం తీసుకున్న జగన్ పాలన తీరుకు అద్దం పడుతుందని విమర్శించారు. పేదవారికి అన్నం పెడుతున్న అన్నా క్యాంటీన్ ఎత్తివేసారన్నారు. జలయజ్ఞం అంటూ ఒక్క ప్రాజెక్టును నిర్మించలేదన్నారు. అమ్మ ఒడి ని ఇంటిలో చదువుకునే ప్రతి పిల్లవాడికి ఇస్తానని హామీ ఇచ్చి అధికారంలో కూర్చున్న తర్వాత ఒక్కరికే ఇస్తానని బుకాయించిన వ్యక్తి జగన్ అన్నారు. రైతు భరోసా రూ. 12,500 కేంద్రం ఇచ్చిన నిధులను ఇచ్చాడే తప్ప, రాష్ట్ర ప్రభుత్వ వాటాను ఇచ్చిన దాఖలాలు లేవు అన్నారు. 80 శాతం పూర్తి అయిన టిట్కో గృహాలను పూర్తి చేసి లబ్ధిదారులకు అందించకుండా ఇబ్బందులకు గురి చేశారన్నారు. ఇళ్ల స్థలాలు ఇస్తానంటూ కేవలం సెంటు భూమి ఉన్న నివాసయోగ్యం కానీ భూములను వారి కార్యకర్తలకు ఇచ్చారన్నారు. ఆ స్థలాలలో ఇప్పటికీ నిర్మాణాలు జరగలేదన్నారు. వైయస్సార్ ఆసరా, చేయూత పథకాలను అటకెక్కించారన్నారు. కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే వైసిపి నేతలకు ఇవన్నీ తెలియదా అని ప్రశ్నించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కేవలం ఏడాది కూడా పూర్తికాని కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేయటం సిగ్గుపడాల్సిన విషయం అన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉందన్నారు. పట్టణ ప్రాంతంలో రెండు సెంట్లు వంతున నివేదితస్థలం ఇవ్వటమే కాకుండా, వాటిల్లో ఇల్లు కూడా కట్టి ఇస్తామన్నారు. టిట్కో గృహాలను త్వరలో పూర్తి చేసి లబ్ధిదారులు కద్దిస్తామన్నారు. ఒంగోలు నగరానికి ప్రతిరోజు మంచినీరు అందిస్తామన్నారు. ఒంగోలు ను రాష్ట్రంలో నెంబర్ వన్ స్థానంలో నిలుపుతామన్నారు. జనసేన పార్టీ ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు, ఏపీ లైవ్ స్టాక్ కార్పొరేషన్ చైర్మన్ షేక్ రియాజ్ మాట్లాడుతూ వైసీపీ నాయకులు పవన్ కళ్యాణ్ ను టార్గెట్ చేసి రాజకీయాలు చేస్తున్నారన్నారు. పవన్ పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా గ్రామపంచాయతీలను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. వైసిపి పాలనలో గ్రామపంచాయతీలు, కూటమి ప్రభుత్వంలో గ్రామ పంచాయతీల అభివృద్ధిపై ఎటువంటి బహిరంగ చర్చకైనా సిద్ధంగా ఉన్నామని సవాల్ విసిరారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామీణ ప్రాంతంలో రోడ్లకు మహర్దశ పట్టిందన్నారు. ప్రజలు వైసిపి నేతల అసత్య ఆరోపణలను గమనిస్తున్నారు. మరో 15 సంవత్సరాలు పాటు కూటమి ప్రభుత్వానిదే అధికారం అన్నారు. సమావేశంలో బిజెపి నేత శ్రీనివాసరావు, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, టిడిపి ఎస్సీ సెల్ నాయకులు శశికాంత్ భూషణ్, నాయకులు కామేపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# కులదూషణకు పాల్పడిన ఎక్సైజ్ ఎస్ఐను అరెస్ట్ చేయాలి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 1)

పొదిలి ఎక్సైజ్ శాఖలో పనిచేస్తున్న దళిత మహిళ సర్కిల్ ఇన్స్పెక్టర్‌ను కులం పేరుతో దూషించి, అసభ్య పదజాలంతో దుర్భాషలాడి బెదిరింపులకు దిగిన సదరు ఎక్సైజ్ ఎస్ఐ పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి, శాఖపరమైన చర్యలు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాదిగ సంక్షేమ పోరాట సమితి అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు నీలం నాగేంద్రలు సంయుక్తంగా డిమాండ్ చేశారు. మంగళవారం ఒంగోలులోని ప్రకాశం భవనంలో గల జిల్లా ఎక్సైజ్ సూపర్ రెండెంట్ ఆయేషా బేగంకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకాశం జిల్లా పొదిలి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో పనిచేస్తున్న దళిత మహిళ సర్కిల్ ఇన్స్పెక్టర్ ని అదే స్టేషన్‌లో పనిచేస్తున్న ఎస్ఐ గత రెండు రోజులు క్రితం, సంబంధిత స్టేషన్ పరిధిలో జరిగిన బెల్ట్ షాపుల రైడ్ అంశం పై షాపుల నిర్వాహకుల నుంచి లంచాలు తీసుకుని, వదిలి వేశాడని తెలిసి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్ఐని వివరణ కోరారన్నారు. ఈ విషయం పై నీకు చెప్పాల్సిన అవసరం లేదని, కులం తక్కువ దానికి నేను సమాధానం చెప్పను అని, అసభ్య పదజాలంతో దూషించడమే గాక, కులపరమైన దూషణలు చేసి మహిళా అధికారిని అనే విచక్షణను మరిచి, ఆమెను మానసికంగా ఇబ్బందులకు గురి చేయడమే గాక, బెదిరింపులకు దిగి, నీ అంతు చూస్తానని భయపెట్టడం హేయమైన చర్య అన్నారు. ఖాకీ యూనిఫాం సర్వీస్‌లోనే మహిళలకు రక్షణ లేకపోవడం దురదృష్టకరం అన్నారు. దళిత మహిళల పట్ల చులకన భావన ప్రదర్శిస్తున్న అగ్రకులాల ఉద్యోగులు, ఇదే తీరుగా జిల్లాలో ప్రవర్తించటం పరిపాటిగా మారిందన్నారు.

సర్కిల్ ఇన్స్పెక్టర్ పట్ల కుల దూషణకు పాల్పడమే కాకుండా, అగ్రకుల అహంకారంతో పరుష పదజాలాన్ని ప్రయోగించి, బెదిరించి అవమానపరిచిన ఎస్ఐ పై ఎస్సీ, ఎస్టి అట్రాసిటీ కేసు నమోదు చేయించాలని, అదే విధంగా శాఖ పరమైన చర్యలు చేపట్టి ఎక్సైజ్ శాఖలో దళిత మహిళ ఉద్యోగుల ఆత్మగౌరవాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు. ఎస్ఐ పై తక్షణమే ఎస్సీ, ఎస్టి అట్రాసిటీ కేసు నమోదు చేసి శాఖాపరమైన విచారణను చేయించాలని లేకుంటే ఆందోళన బాట పడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ పిఎస్ ప్రతినిధులు గద్దే త్యాగరాజు, కొలకలూరి విజయ్ కుమార్, నారాయణ, వంశీ, దళిత హక్కుల పోరాట సమితి నాయకులు రవి, తదితరులు పాల్గొన్నారు.

**నేడు ఒంగోలు రానున్న ఎక్సైజ్‌శాఖ కమిషనర్, డైరక్టర్**

బుధవారం ఒంగోలు పర్యటనకు వస్తున్న ఎక్సైజ్‌శాఖ కమిషనర్, డైరక్టర్‌లను కలిసేందుకు దళిత నేతలు సిద్ధమయ్యారు. ప్రకాశం జిల్లా పొదిలి ఎక్సైజ్‌శాఖ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ దళిత మహిళ కు జరిగిన అవమాన సంఘటన విషయాన్ని వారికి వివరించి ఎస్ఐ పై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయనున్నట్లు నేతలు తెలిపారు. కమిషనర్, డైరక్టర్‌లు అయినా అవమానానికి గురైన సిఐకి న్యాయం చేస్తారో లేదో చూడాలి మరి...!

# విధుల పై నిర్లక్ష్యం వహించిన పిఐఓల పై చర్యలు

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార కమిషన్ ఆగ్రహం

## ఇద్దరు ప్రజా సమాచార అధికారులకు పెనాల్టీలు

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, జులై 1)

దరఖాస్తుదారునికి సమాచారం ఇవ్వకపోగా కమిషన్ వద్ద విచారణకు సహకరించని పౌర సమాచార అధికారులపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార కమిషన్ కొరడా ఝులిపించింది. కమిషన్ ఆదేశాలను బుట్ట దాఖలు చేసిన కేసు నెం. 0846/2023 లో ప్రకాశం జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రజా సమాచార అధికారి, కేసు నెం. 0862/2023లో బాపట్ల జిల్లా వేటపాలెం మండలం తహసీల్దార్ కార్యాలయం ప్రజా సమాచార అధికారులకు పదివేల రూపాయలు పెనాల్టీ ప్రభుత్వ ఖజానాకు చెల్లించి, 15 రోజుల లోపల దరఖాస్తుదారునికి యాక్షన్ టేకెన్ రిపోర్టు అందజేసి కమిషన్‌కు కంప్లైంట్స్ రిపోర్టు సమర్పించాలని రాష్ట్ర సమాచార కమిషనర్ శామ్యూల్ జోనాథన్ ఉత్తర్వులు జారీ చేశారు. కమిషన్ ఉత్తర్వులు బుట్టదాఖలు నేపథ్యంలో గతంలో ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టర్ సగిలి షన్ మోహన్ అధికార దుర్వినియోగం, ప్రాణహానికి సంబంధించిన అంశముల పై ఎన్ నాగార్జునరెడ్డి సమాచార హక్కు చట్టం 2005 సెక్షన్ 6(1) ప్రకారం దాఖలు పరిచిన అప్పీల్స్ కేసు నంబర్లు 5710/2021, 17430/2023 పై విచారణ జరిపిన రాష్ట్ర సమాచార కమిషనర్ ఎం రవి కుమార్ జారీ చేసిన



ఉత్తర్వులను అనుసరించి ప్రకాశం జిల్లా కలెక్టర్ కార్యాలయం చేపట్టిన చర్యలకు సంబంధించి సమాచారం కోరుతూ దరఖాస్తురుడు ఎన్ నాగార్జునరెడ్డి చేసుకున్న దరఖాస్తును పరిష్కరించకపోవడంతో సమాచార కమిషన్ వద్ద రెండవ అప్పీలు పై రాష్ట్ర సమాచార కమిషన్ చేపట్టిన విచారణకు పౌర సమాచార అధికారి సహకరించకపోవడంతో కమిషన్ ప్రభుత్వ అధికారుల పనితీరును సరిదిద్దే చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది. అదే విధంగా వేటపాలెం మండలం రామచంద్రపురం గ్రామంలో మత్స్యకార కుటుంబం వెలివేతను సమర్థించిన అప్పటి ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టర్ సగిలి షన్ మోహన్ పై నమోదైన ఫిర్యాదులపై తీసుకున్న చర్యల తాలూకు సమాచారం కొరకు ఎన్ నాగార్జునరెడ్డి చేసుకున్న దరఖాస్తును పరిష్కరించకపోవడంతో సమాచార కమిషన్ వద్ద రెండవ అప్పీలు పై రాష్ట్ర సమాచార కమిషన్ చేపట్టిన విచారణకు వేటపాలెం తహాసిల్దార్ కార్యాలయం పౌర సమాచార అధికారి సహకరించకపోవడంతో సెక్షన్ 20 ప్రకారం చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది.

# పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న దాదా

(షణ్ముఖ వెలుగు, కంభం, జులై 1)

గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశానుసారం కంభం గ్రామపంచాయతీ పరిధిలోని జుమ్మా మసీద్ చిన్న మసీద్ పరిసరాల్లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికి తిరిగి పింఛన్లు ఒంగోలు పార్లమెంట్ ముస్లిం మైనార్టీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి అత్తర్ షైక్ హుస్సేన్ (దాదా) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దాదా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ఒకటో తేదీ





ఉదయాన్నే పింఛన్ ఇవ్వడం చాలా ఆనందంగా ఉందని లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారని ఈ సందర్భంగా తెలిపారు. అదే విధంగా 2019 నుంచి 2023 మధ్యలో భర్త పెన్షన్ తీసుకుంటూ మరణించినట్లయితే వారికి కూడా పింఛన్ ఇచ్చే అవకాశం ప్రభుత్వం కల్పించిందని వారు తమ పరిధిలోని సచివాలయాల్లో వెళ్లి కనుక్కుని దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు పటాన్ నాగూర్ వలి ఖాన్, సచివాలయ సిబ్బంది, ఏఎన్ఎం రాణి, తదితరులు పాల్గొన్నారు.

# "నా అనుమతి లేకుండా భార్యకు కుటుంబ నియంత్రణ !

**మానవ హక్కుల ఉల్లంఘన...**

ఈ సంఘటనతో వైద్య సేవలపై నమ్మకం మసకబారుతోంది. ఒక మహిళ శరీరంపై ఆమె లేదా ఆమె కుటుంబ సభ్యుల అనుమతి లేకుండా శస్త్రచికిత్స చేయడం అనేది మానవ హక్కుల పరంగా బెదిరించే స్థాయిలో ఉన్న చర్య అని న్యాయవాదులు అభిప్రాయపడుతున్నారు. అనుమతి లేకుండా కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయడం చట్టవిరుద్ధం కూడా కావచ్చు.

**బాధితులకు న్యాయం జరగాలి....**

ఈ సంఘటనపై సామాజిక సంస్థలు, మహిళా సంఘాలు స్పందిస్తూ బాధితులకు న్యాయం జరగాలని, బాధ్యులైన వైద్య సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాయి. షణ్ముఖ వెలుగు ఇన్‌చార్జిగా ఉన్న ఆసుపత్రిలో జరిగిన ఈ ఘటనపై ప్రభుత్వ స్థాయిలో విచారణ జరిపి బాధ్యులను బహిరంగంగా వెలికి తీయాలంటూ డిమాండ్లు ఊపందుకుంటున్నాయి.

ఈ ఘటన వైద్య నైతికతకు తలవంచే ఉదాహరణగా నిలుస్తోంది. బాధిత కుటుంబానికి న్యాయం జరగాలని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా వైద్య విభాగం ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఎంతో ఉంది.

# డిప్యూటీ సీఎం సభా ప్రాంగణంకు స్థలం పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కందుల, జనసేన ఇన్‌ఛార్జి ఇమ్మడి





# కౌలు రైతులకు పంట సాగుదారుని హక్కు పత్రాలు జారీ ఏవో వెంకటేష్



(షణ్ముఖ వెలుగు, మద్రిపూడి, జులై 1)

మండలంలోని ధర్మవరం రైతు సేవా కేంద్రంలోని మండల వ్యవసాయ అధికారి వెంకటేష్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వెంకటేష్ మాట్లాడుతూ కౌలుకి పొలం సాగు చేసుకునే కౌలు రైతులకు పంట సాగుదారు హక్కు పత్రాలను రెవిన్యూ శాఖ సహకారంతో అందించడం జరుగుతుందని, అర్హులైన రైతులు ఈ సాగుదారు హక్కు పత్రాలను పొందాలని తెలిపారు. మద్రిపూడి మండలానికి 2025 సంవత్సరానికి గాను 1197 పంట సాగుదారుని హక్కు పత్రాలు లక్ష్యంగా ఇచ్చియున్నారని, దీనికిగాను ఇప్పటివరకు 347 కౌలు కార్డులను రైతులకు అందజేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా 50 శాతం రాయితీపై పచ్చి రొట్టె విత్తనాలు అయిన జీలగలు, జనుములను రైతులకు అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన విస్తరణ అధికారిని ధనలక్ష్మి మాట్లాడుతూ రైతులకు సబ్సిడీలో ఫారం పౌండ్‌లు, వ్యవసాయ యంత్ర పరికరాలు, ఉద్యానవన విస్తరణ పథకంలో పండ్లతోటలు, పూలు తోటలు, కూరగాయల సాగు చేసే రైతులకు ప్రభుత్వం నుండి ప్రోత్సాహకాలను అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీను, కోటేశ్వరరావు, గ్రామ వ్యవసాయ సహాయకులు స్టీఫెన్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# మధ్యాహ్నం భోజనం పథకం మెనూను అమలు చేయాలి



## జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 1)

రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన విధంగా మధ్యాహ్నం భోజనం పథకం మెనూను కచితంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, అధికారులను ఆదేశించారు. మంగళవారం మద్దిపాడు మండలం, గార్లపాడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ఆకస్మికంగా సందర్శించి, మధ్యాహ్నం భోజనం నిర్వహిస్తున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి జిల్లా కలెక్టర్ సహ పంక్తి భోజనం చేశారు. మధ్యాహ్నం భోజనం అమలు పై కలెక్టర్ సంతృప్తిని వ్యక్తం చేస్తూ, ప్రతిరోజు ఇలాగే ఉంటుందా, మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా, ప్రభుత్వం ఇటీవల సన్న బియ్యం సరఫరా చేస్తున్నారు కదా, సన్న బియ్యంతో భోజనం ఎలా వుందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. గతంలో కంటే మెనూ మార్చిన తరువాత ఇప్పుడు బాగా వుందని విద్యార్థులు జిల్లా కలెక్టర్ కు తెలిపారు. కచితంగా వారంనకు ఒకసారి మధ్యాహ్నం భోజనం పథకాన్ని పరిశీలించాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా తహసీల్దార్ ను, ఎంపిడిఓ లను ఆదేశించారు. పాఠశాలలో ఈ సంవత్సరం , ఎన్రోల్మెంట్ ఎలా ఉంది, ఎ క్లాస్ లో ఎంత మంది విద్యార్థులు ఉన్నారు తదితర వివరాలను జిల్లా కలెక్టర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావును అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన విధంగా మధ్యాహ్నం భోజనం పథకం మెనూను కచితంగా అమలు చేయాలని, నాణ్యమైన భోజనంను విద్యార్థులకు అందించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అనంతరం గార్లపాడు గ్రామంలోని రేషన్ షాపును సందర్శించి రేషన్ షాపు వెరిఫికేషన్, ఆన్ లైన్ ప్రక్రియను, సరఫరా చేసిన స్టాక్ ను స్వయంగా పరిశీలించి, ఎంతమంది కార్డుదారులు వున్నారు, ఎంత రేషన్ సరఫరా చేసారు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జూన్ 1వ తేదీ నుండి రేషన్ షాపుల ద్వారా రేషన్ పంపిణీని చేపడుతున్న నేపథ్యంలో రేషన్ కార్డు దారులందరికి రేషన్ షాపుల ద్వారా రేషన్ పంపిణీ కచితంగా జరగాలన్నారు. అలాగే వృద్దులకు, దివ్యాంగులకు వారి ఇంటి వద్దకే రేషన్ అందించే కార్యక్రమం పటిష్టంగా అమలుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేసారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ ఆదిలక్ష్మి, ఎంపీడీవో ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాలైనా ఇస్తాం కానీ మా భూములు, ఇండ్లు ఇవ్వం

కరేడు రామకృష్ణాపురం గిరిజనులు ప్రతిజ్ఞ





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జులై 1)

మా ప్రాణాలైనా ఇస్తాం కానీ,మా భూములు మా ఇండ్లు మేము ఇవ్వమని, ఉలవపాడు మండలం కరేడు పంచాయతీలోని రామకృష్ణాపురం గిరిజనులు, మంగళవారం నాడు నిరసన వ్యక్తం చేస్తూ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఏ.పీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. వెంకటేశ్వర్లు ఇండోసోల్ కంపెనీ చేపట్టిన బలవంతపు భూసేకరణ పోరాట యోధులను పరా మర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వేలాది ఎకరాలు భూములు తీసుకొని పరిశ్రమలు పెట్టక పోగా,్రైతులు, వ్యవసాయ కూలీల వద్ద తీసుకున్న భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూలాభాలు గడిస్తున్నారని ఈ సందర్భంగా ఆయన చెప్పారు. కరేడు గ్రామంలో, గిరిజనులు, దళితులు, అధికంగా ఉన్నారని, కరేడు రామకృష్ణాపురం, ఉప్పర పాలెం, పొట్టేను గుంటలలో పేదలు సర్వస్వం కోల్పోయి బజారులో పెట్టడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, కానీ దీనిని మేము ఏమాత్రం సహించమని ఎంతటి పోరాటానికైనా త్యాగానికైనా వెనుకాడమని, అందరికీ వ్యవసాయ కార్మిక సంఘం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. 8348 ఎకరాలు ఇండోసోల్ కంపెనీ, సోలార్ ప్రాజెక్టు కోసం ప్రభుత్వం తీసుకోవడం దుర్మార్గమైన చర్య అని, చేవూరులో రామాయపట్నం పోర్టు రోడ్డు కోసం, దళితుల దగ్గర భూమి తీసుకున్న భూమికి ఇంకా పైసా కూడా నష్టపరిహారం ఇవ్వలేదని, ఇక్కడ కూడా అదే పరిస్థితి వస్తుందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. పేదలను కొట్టి పెద్దలకు కట్టబడింది తప్ప మరొకటి కాదని ఆయన అన్నారు. కరేడులో ఈనెల 4వ తేదీన జరిగే గ్రామసభలో వేలాదిమంది నిరసన వ్యక్తం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు జివిబి కుమార్, పోరాట కమిటీ నాయకులు, పొన్నం రామలక్ష్మమ్మ, కత్తి మహేష్, విజయ్, కత్తి జ్ఞానయ్య, మల్లవరపు.లలితమ్మ, చేవూరు కోటేశ్వరరావు, కొండయ్య, ధనమ్మ, రమణమ్మ, కత్తి సుబ్బారావు, సుజాత, శేషమ్మ, పద్మ, కత్తి దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ముంబయి ఐఐటీలో సీటు సాధించిన సాయిచక్రిని సత్కరించిన ఎమ్మెల్యే కందుల



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 1)

జే ఈ ఈ అడ్వాన్స్ ఓపెన్ కేటగిరిలో ఆల్ ఇండియా 33వ ర్యాంక్ సాధించి ముంబయి ఐఐటీలో పొదిలి పట్టణానికి చెందిన సోమిశెట్టి రామ్మూర్తి కుమారుడు సీటు సాధించాడు. ఈ సందర్భంగా మంగళవారం మార్కాపురంలోని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి నివాసంలో విద్యార్థి సోమిశెట్టి సాయి చక్రిని వారి తల్లిదండ్రులతో పాటు ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి శాలువా కప్పి స్వీటు తినిపించి అభినందనలు తెలిపారు. మరింత ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మహిళా నాయకురాలు సోమిశెట్టి శ్రీదేవి, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# పొగాకు రైతులు నష్టపోకుండా చర్యలు తీసుకున్న ప్రభుత్వం

జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 1)

పొగాకు రైతులు నష్టపోకుండా రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా మద్దిపాడు మండలం, గార్లపాడు గ్రామంలోని పొగాకు కొనుగోలు కేంద్రంను సందర్శించి, పొగాకు కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా పొగాకు కొనుగోలు విధానాన్ని గురించి పొగాకు రైతులు, మార్క్ ఫెడ్ అధికారుల నుండి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, రైతులతో మాట్లాడుతూ ఎన్ని ఎకరాల్లో పొగాకు పంట వేసారు, ఎకరాకు ఎంత దిగుబడి వచ్చింది, కొనుగోలు కేంద్రంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. రైతులు తెచ్చిన బేళ్లను గిట్టుబాటు ధరకు కొనుగోలు చేయాలని పొగాకు రైతులు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. పది ఎకరాల్లో పొగాకు సాగు చేపట్టడం జరిగిందన్నారు. ఎకరాకు 10 నుండి 12 క్వింటాళ్ల పంట దిగుబడి వచ్చిందని, గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం గిట్టుబాటు ధరలు లేక ఇబ్బందులు పడుతున్నామని, ఆదుకోవాల్సిన అవసరం వుందని నాగులుప్పలపాడు మండలం, ముప్పాళ్ళ గ్రామానికి చెందిన రైతు, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం, ఇబ్బందులు కలుగకుండా పొగాకు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పొగాకు రైతులు నష్టపోకుండా రాష్ట్ర ప్రభుత్వం అన్నీ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రైతులెవరూ ఆందోళన చెందవద్దని, రైతుల వద్ద ఉన్న నల్లబర్లి పొగాకును మార్క్ఫెడ్ ద్వారా కొనుగోలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్, రైతులకు తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట మార్క్ ఫెడ్ డిఎం హరికృష్ణ, మద్దిపాడు తహసిల్దార్ ఆదిలక్ష్మి, ఎంపిడీవో ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఒంగోలు మేయర్ గంగాడ సుజాత పుట్టినరోజు వేడుకలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 1)

ఒంగోలు మేయర్ గంగాడ సుజాత పుట్టినరోజు సందర్భంగా ఒంగోలులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమంలో మేయర్ చేత కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు, ఈ వేడుకలలో మునిసిపల్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు, నగర పార్టీ అధ్యక్షుడు బండారు మదన్, కార్పొరేటర్లు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.



# మన్నేటికోట, ఆత్మకూరు రైతు సేవా కేంద్రాల్లో పొలం పిలుస్తుంది

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జులై 1)

మండలంలోని ఆత్మకూరు, మన్నేటికోట రైతు సేవా కేంద్రాల నందు మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి విజయ్ కుమార్, మండల ఉద్యాన అధికారి వి.విశాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి డి విజయ్ కుమార్ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ నందు ఖరీఫ్ 2025 పంట సీజన్కు గాను ఈ పంట నమోదు చేయడం ప్రారంభించారని, కావున మండలంలోని రైతులందరూ తమ గ్రామంలోని రైతుసేవ కేంద్రాలను వ్యవసాయ సహాయకులను సంప్రదించి తాము ఏ పంటను సాగు చేస్తే ఆ పంటను ఈ క్రాప్ నందు నమోదు చేయించుకోవాల్సిందిగా సూచించారు. ఈ పంట నమోదు వల్ల రైతులు అన్నదాత సుఖీభవ, పంట నష్టపరిహారం, పంట కొనుగోలు, మరియు పిఎం కిసాన్ వంటి అనేక పథకాలకు అర్హత పొందుతారని తెలిపారు. వ్యవసాయ పంటలతో పాటు ఉద్యాన పంటలు అయినటువంటి మామిడి, సపోటా, జామ, మరియు కలప జాతి వృక్షాలు జామాయిల్, సరుగుడు వంటి పంటలకు కూడా పంట నమోదు చేసుకోవచ్చని తెలియజేశారు, రైతులందరూ రైతు సేవ కేంద్రంలోని వ్యవసాయ సిబ్బందికి సహకరించి తాము ఏ పంటను సాగు చేస్తున్నారు వారికి తెలియజేసి వ్యవసాయ శాఖ సిబ్బందికి సహకరించగలరని రైతులను కోరారు. మండల ఉద్యాన అధికారు వి విశాల్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని రైతులను ఉద్యాన పంటల సాగు వైపుకు ప్రోత్సహించాలని, రాష్ట్రంలో సుమారు రెండు లక్షల ఎకరాల వరకు ఉద్యాన పంటల విస్తీర్ణాన్ని పెంచాలని లక్ష్యంగా ఇచ్చినట్లు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ ఫాం, వెదురు పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. రైతులు తమ పొలాల్లో పండిన పంటను నిల్వ చేసుకోవడానికి ప్యాక్ హౌసులు, ఫార్మ్ పాండ్స్ వంటి పథకాలకు కూడా బడ్జెట్ కేటాయింపు చేశారని ఆసక్తి గల రైతులు తమ సమీపంలోని రైతు సేవా కేంద్రంలో సంప్రదించగలరని తెలియజేశారు. కార్యక్రమంలో ఆత్మకూరు గ్రామ వ్యవసాయ సహాయకులు ఎండి షరీఫుద్దీన్ , గ్రామ రైతులు పాల్గొన్నారు.





# ఒకటో తేదీనే పింఛన్లు పంపిణీ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదే

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి









(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జులై 1)

ఒకటో తేదీనే పింఛన్లు పంపిణీ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదే మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. పట్టణంలోని 13వ వార్డులో సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం ఆయన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో మునుపెన్నడు లేని విధంగా ప్రభుత్వం ఆర్థికంగా ఎన్ని ఇబ్బందుల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రతి నెల ఒకటో తేదీని సామాజిక పెన్షన్ కార్యక్రమం చేపడుతున్నారని ఇచ్చిన మాట కట్టుబడి మూడువేల రూపాయలు ఉన్న పెన్షన్లు ఒకేసారి నాలుగు వేలకు పెన్షన్ ఘనత ముఖ్యమంత్రిది అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం నాయకులు, 13వ వార్డు తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

# కందులూరు ఉన్నత పాఠశాలను సందర్శించిన జిల్లా విద్యాశాఖ అధికారి ఏ కిరణ్ కుమార్





(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్ఛార్జి, జులై 1)

మంగళవారం ఉదయం 10 గంటలకు కందులూరులోని ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి అత్తోటి కిరణ్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థుల యొక్క విద్యా ప్రగతిని తరగతి వారీగా సమీక్షించారు. అనంతరం విద్యార్థులలో ఉన్నత స్థానానికి రావడానికి ఎలా ప్రయత్నం చేయాలో, చదువు మీద ఎలా ఆసక్తి కలిగించాలో తెలిపారు. ఈ ఏడాది ఉన్నత పాఠశాల గా అప్గ్రేడ్ అయినందున ఉపాధ్యాయులు కష్టపడి పనిచేయాలని, పాఠశాల వివరాలను రివ్యూ చేస్తూ విద్యార్థులలో విద్య పట్ల ఆసక్తి కలిగించాలని, పఠనాశక్తి పెంపొందించుటకు లైబ్రరీ పుస్తకాలను వినియోగించాలని, విద్యార్థులకు అవసరమైన టువంటి అన్ని రకాల సదుపాయాలు కలుగజేయాలని, వెనుకబడిన విద్యార్థులకు రెమిడీయల్ శిక్షణ తరగతులు నిర్వహించాలని, అందరు విద్యార్థులు పాఠశాలకు నూతన ఏకరూప దుస్తులు ధరించి వచ్చేలా చూడాలని అన్నారు. సబ్జెక్టు వారీగా ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులలో పఠనాశక్తి కలిగినప్పుడే వారు పాఠశాలకు సక్రమంగా హాజర వుతారని నూటికి నూరు శాతం హాజరయ్యేటట్లు ప్రయత్నించాలని అన్నారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనాన్ని రుచి చూసి నిర్వహకులను అభినందించారు. ప్రధానోపాధ్యాయులు జి సుబ్బారావు, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సంక్షోభంలోనూ ప్రజలకు సంక్షేమం అందిస్తున్న కూటమి ప్రభుత్వం

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జులై 1)

సంక్షోభంలోను ప్రజలకు సంక్షేమం అందిస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ సరిగ్గా లేకపోయినా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి నెలా 1వ తేదీన కూటమి ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఈరోజు కందుకూరు పట్టణంలోని 25 వ వార్డు కేసరగుంట కాలనీలో లబ్దిదారులకు ఇంటివద్దనే ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు గారు పింఛన్లు పార్టీ నాయకులు, అధికారులు తో పంపిణీ చేసి. వారి యోగక్షేమాలు అడిగి ఎమ్మెల్యే గారు తెలుసుకున్నారు. గత 5 ఏళ్లు జగన్ మోహన్ రెడ్డి పెన్షనర్లను దారుణంగా మోసం చేశాడు. రూ.1000 పెంచేందుకు జగన్ రెడ్డికి నాలుగేళ్లు పట్టింది.కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఒక్క సంతకంతో రూ.1000 పెంచిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందని తెలిపారు. ప్రతి నెల 1వ తేదీనే వృద్ధులకు రూ.4 వేలు, దివ్యాంగులకు రూ.6 వేలు పూర్తి స్థాయి దివ్యాంగులకు రూ.15 వేలు పంపిణీ చేస్తూ దేశంలోనే అత్యధికంగా సామాజిక పెన్షన్లు అందిస్తున్న అతిపెద్ద సంక్షేమ



## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఇంటూరి

రాష్ట్రంగా మన ఆంధ్రప్రదేశ్ నిలిచిందని సగర్వంగా తెలియజేశారు. ఇది పేదల ప్రభుత్వం..పేదల జీవితాల్లో వెలుగులు నింపే మంచి మనసున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వార్డులోని పలు సమస్యలను ప్రజల ఎమ్మెల్యే గారి దృష్టి తీసుకొని రాగా అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ముందుగా ఈ పెన్షన్ల కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకి వార్డు నాయకులు ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే అనూష, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, వార్డు అధ్యక్షుడు సురేష్ కుమార్, పట్టణ మాజీ టిడిపి అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, పార్టీ నాయకులు ముచ్చు శ్రీనివాసరావు, ఉప్పుటూరి శ్రీనివాసరావు, చదలాడ కొండయ్య, చిలకపాటి మధు, బెజవాడ ప్రసాద్, షేక్ రఫీ, వడ్డెళ్ళ రవిచంద్ర, వార్డు నాయకులు పొన్నగంటి వెంకటరావు, దామా రాంబాబు, ఉన్నం కొండలరావు, శ్రీరామ్ మూర్తి, మచ్చ ప్రసాదు, చుండూరు శ్రీను, దివి శ్రీనివాసులు మద్రిపూడి సింగయ్య, మద్రిపూడి మల్లికార్జున, తానికొండ రమణయ్య, ఉన్నం పాండురంగారావు, షేక్ శ్రీనివాసులు, ద్రాక్షాయిని, మల్లవరపు సీత, పద్మ, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.







## 49వ డివిజన్‌లో పింఛన్ల పంపిణీ







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 1)

ఒంగోలు నగరంలోని 49వ డివిజన్‌లో ఎన్ టి ఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్లను ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు అందజేశారు. అక్కడగల లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి దామచర్ల స్వయంగా పింఛన్లు అందించారు. ఎమ్మెల్యే నేరుగా తమ ఇంటికి వచ్చి పింఛన్లు అందించడం పట్ల లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర పాలక సంస్థ కమిషనర్ వెంకటేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ ఒంగోలు నగర అధ్యక్షుడు బండారు మదన్, ప్రధాన కార్యదర్శి బొడపాటి వెంకట్, నాయకులు కామేపల్లి శ్రీనివాసరావు, కొఠారి నాగేశ్వరరావు, ఉప్పలపాటి నాగేంద్రమ్మ, 49వ డివిజన్ అధ్యక్షులు, కార్పొరేటర్, తదితరులు పాల్గొన్నారు.

## కాటూరివారిపాలెంలో పొలం పిలుస్తోంది





(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 1)

నగర పంచాయతీ పరిధిలోని కాటూరివారి పాలెం (పొదిలి 6), పొదిలి 5 సచివాలయాలలో మంగళవారం వ్యవసాయశాఖ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌలు కి సాగు చేసుకునే ప్రతి రైతు కూడా తప్పనిసరిగా పంట సాగు హక్కు పత్రం కార్డ్స్ తీసుకోవాలని తెలిపారు. ఈ పంట సాగు హక్కు పత్రాలను గ్రామ రెవెన్యూ అధికారిని సంప్రదించి పొందాలని అలానే ఈ కార్డులు 11 నెలలు మాత్రమే కాల పరిమితి కలిగి ఉంటాయన్నారు. యజమాని రైతులకి ఎలాంటి నష్టం జరగదని తెలిపారు.

**కౌలు కార్డు ఉపయోగాలు**

ఈ పంట నమోదు, అతివృష్టి, అనావృష్టి సమయంలో పంట నష్టపరిహారం ఇన్సూరెన్, అదేవిధంగా పం పండించిన పంటలను మద్దతు ధర కి అమ్ముకోవడానికి, సబ్సిడీ ద్వారా విత్తనాలు పొందడానికి ఈ పంట సాగు హక్కు పత్రాలుపత్రం ఉపయోగపడుతుందని వివరించారు. కంది విత్తనాలని విత్తేముందే తప్పనిసరిగా విత్తనశుద్ధి చేయాలి అన్నారు. కిలో విత్తనానికి 8 గ్రాముల ట్రై కోడెర్మా విరిడే లేదా 3 గ్రాములు కార్బండిజం లేదా ఇమిడాక్లోఫ్రిడ్ 5 ఎంఎల్ కేజీ విత్తనానికి కలిపి విత్తనశుద్ధి చేయాలి అని తెలియజేశారు. ఇలా చేయడం వలన విత్తనం ద్వారా వచ్చే పురుగు మరియు తెగుళ్ళ వ్యాప్తి తగ్గించుకోవచ్చని తెలిపారు. భూసార పరీక్షల వల్ల కలిగే ఉపయోగాలు పచ్చిరొట్ట ఎరువులు, వాటి ఆవశ్యకతల గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు విజయ శేఖర్, బి విజయ కుమారి, ఆయా గ్రామ రైతులు పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

### మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి జులై 1)

సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మార్కాపురం నియోజకవర్గంలోని క్లస్టర్ ఇంచార్జిలు, యూనిట్లు ఇన్చార్జిలతో ఆయన సమావేశమయ్యారు. గత వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా తీయించిందని అయినా కూడా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తొలి ఏడాదిలోని తమ హామీలకు కట్టుబడి కుటుంబంలో ఎంతమంది విద్యార్థులు ఉన్న అంతమంది విద్యార్థులకు తల్లికి వందనం పథకాన్ని అమలు చేశారని ప్రతి విద్యార్థి తల్లులు ఎకౌంట్లో ఒక్కో విద్యార్థికి పదవులు వేల రూపాయలు జమ చేశారని అన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లతో వృద్ధులు వితంతువులకు నెలకు రూ.4,000లు, దివ్యాంగులకు రూ.6,000లు, కిడ్నీ కాలేయం తలసేమియా వ్యాధిగ్రస్తులకు నెలకు రూ.10 వేలు, పూర్తి వైకల్యం ఉన్నవారికి రూ.15 వేలుగా మొత్తంగా రాష్ట్రంలో 65 లక్షల మంది లబ్ధిదారులకు పెన్షన్లు ఇస్తున్నారని అన్నారు. తమ ఎలక్షన్ల హామీ అయినటువంటి అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్ లు ఇస్తున్నారని అన్నారు. యువతకు 16,347 పోస్టులతో డీఎస్సీ నియామకాలు త్వరలోనే చేపట్టబోతున్నారని, పోలీస్ శాఖలు నియామకాలు జరిపారని, పారిశ్రామిక రంగంలో 8.5 లక్షల మంది ఉద్యోగాల కల్పనకు ఒప్పందాలు జరిగాయని అన్నారు. ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సదుపాయం కల్పించబోతున్నారని అన్నారు. రైతు సంక్షేమం కొరకు కేంద్రంతోపాటు రాష్ట్ర నిధులు జోడించి అన్నదాత సుఖీభవ పథకం త్వరలోనే ప్రారంభం అవుతుందని అన్నారు. అన్నా క్యాంటీన్లను పునరుద్ధరించి కేవలం ఐదు రూపాయలకే న్యాయమైన భోజనం అందిస్తున్నారని అన్నారు. ఒక్క సంవత్సరంలోనే రాష్ట్రానికి పలు బహుళ జాతి కంపెనీలను తీసుకువచ్చి వేల సంఖ్యలో ఉద్యోగ కల్పన చేశారని అన్నారు. రేపటినుండి నియోజకవర్గం లోని ప్రతి గ్రామ, వార్డ్ అధ్యక్షులు , బూత్ కన్వీనర్లు తమ తమ పరిధిలోని బూత్ లకు వెళ్లి పాంప్లెట్లను ప్రతి కుటుంబానికి ఇచ్చి తొలి ఏడాది ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ పథకాలు అభివృద్ధి పనుల గురించి వివరించాలని సూచించారు. వీటిని ఆయా యూనిట్ మరియు క్లస్టర్ ఇన్చార్జులు పర్యవేక్షించి కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రతి గ్రామ వార్డుల్లో సంపూర్ణంగా జరిగేటట్లు చూడాలని ఆదేశించారు. సంబంధిత వార్డు, గ్రామాలలో ప్రతి కుటుంబానికి దగ్గరకు వెడలి ఫోటోను తీసి వాటిని పై టీడీపీ యాప్‌లో ఇన్‌స్టాల్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





## కరేడు గ్రామ రైతులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలి

### 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జులై 1)

కరేడు గ్రామ రైతులపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రైతులు తమ భూములను కాపాడుకోవాలని ఉద్యమం చేపడితే కేసులు పెడతారని ప్రశ్నించారు. గతంలో అమరావతి రైతులు ఉద్యమాలు చేయలేదని సూటిగా ప్రశ్నించారు. వేలాది మంది రైతులు తమ ఆవేదనను ఉద్యమం ద్వారా తెలియజేసిన ప్రభుత్వం కక్ష సాధింపుగా రైతులపై కేసులు పెట్టడం ఏమిటి అని ప్రశ్నించారు. ప్రభుత్వం భారీ పరిశ్రమల వారి కోసం వేలాది ఎకరాలను కట్టబెట్టాలని చూస్తున్న తరుణంలో గత్యంతరం లేని పరిస్థితులలో రైతులు, ప్రజలు గత్యంతరం లేని పరిస్థితులలో రైతులు స్వచ్ఛందంగా ఉద్యమ బాట పట్టారని దానికి కారణం ప్రభుత్వమేనని శ్రీనివాసులు తెలిపారు. ప్రజల మనోభావాలను తెలుసుకోకుండా నోటిఫికేషన్ ఇవ్వటం వెంటనే రైతులకు నోటీసులు ఇవ్వటంతో ఎక్కడ తమ భూములు కోల్పోతామని బాధతో నిరసన తెలిపారు. తప్ప మరొకటి కాదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఈ దేశానికి రైతులే వెన్నుముక అని చెప్పిన ప్రభుత్వం రైతులపై కేసులు పెట్టడం ఏమిటంటే ప్రశ్నించారు. స్థానిక ఎమ్మెల్యే బాధ్యతాయుతంగా ఓటేసిన రైతులకు ప్రజలకు న్యాయం జరిగే విధంగా వ్యవహరించాలి తప్ప ప్రజల పక్షాన కాకుండా ప్రభుత్వానికి అనుకూలంగా మాట్లాడటం సరైనది కాదని తెలిపారు. వెంటనే ప్రభుత్వం రామచంద్ర యాదవ్, 38 మంది రైతులపై పెట్టిన కేసును వెంటనే ఉపసంహరించుకోవాలని శ్రీనివాసులు డిమాండ్ చేశారు.

## పంట సాగుదారు హక్కు పత్రాలు తప్పనిసరి ఏవో ఆంజనేయులు నాయక్



(షణ్ముఖ వెలుగు, నూజండ్ల, జులై 1)

కౌలు సాగు చేపట్టే రైతులందరు పంట సాగు దారు హక్కు పత్రాలు (సిసిఆర్‌సి) కొరకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఏ ఆంజనేయులు నాయక్ తెలిపారు. మండలంలోని తలార్లపల్లి, ములకలూరు రైతు సేవా కేంద్రాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఏవో మాట్లాడుతూ సీసీఆర్సీ కార్డులు వలన రైతు సేవా కేంద్రాలలో ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు రాయితీ పై పొందవచ్చునన్నారు. ఈ-పంట బుకింగ్ చేసి పంటల బీమా మరియు పెట్టుబడి రాయితీ, అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ తదితర పథకాలుతో పాటు పండించిన పంట ఉత్పత్తులు కనీస మద్దతు ధరకు విక్రయించుకోవచ్చునని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ, ఉద్యాన సహాయకులు వి రేవంత్, కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఆశా కార్యకర్తల నియామక ప్రకటన

(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 1)

మండలంలోని కంభాలపాడు సచివాలయం నందు ఆశా కార్యకర్తల నియామకానికి నోటిఫికేషన్ విడుదల చేశారు. ఆ నోటిఫికేషన్ మేరకు పోతవరం గ్రామంలో ఆశ కార్యకర్తగా పనిచేయుటకు ఆసక్తి కలిగిన వారు పొదిలి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు సంప్రదించాలని డాక్టర్ ఓ ప్రకటనలో కోరారు. దరఖాస్తు చేసుకునే వారు జులై 6వ తేదీలోగా పొదిలి యుపిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్‌కు స్వయంగా దరఖాస్తు అందజేయాలన్నారు. గడువు ముగిసిన తర్వాత దరఖాస్తులు తీసుకోవడం జరగదన్నారు.



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 1)

# నిజమైన కౌలు రైతులకు సీసీఆర్‌సీ కార్డులు జారీ చేసేలా చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ ఎ తమీమ్ అన్సారియా

క్షేత్ర స్థాయిలో రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి నిజమైన కౌలు రైతులకు నిర్దేశించిన లక్ష్యం మేరకు సిసిఆర్‌సి కార్డులు జారీ చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలక్రిష్ణతో కలసి, రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహసీల్దార్‌లతో వర్చువల్‌గా సమావేశమై సిసిఆర్సి కార్డుల జారీ, మ్యుటేషన్ కరెక్షన్, ట్రాన్సాక్షన్స్, హౌసింగ్ ఫర్ ఆల్‌లో భాగంగా ఇంటి పట్టాల రీ వెరిఫికేషన్, కొత్త ఇంటిపట్టాల కోసం దరఖాస్తుల పరిశీలన, జిఓఎంఎస్ నెంబర్ 30 ప్రకారం రేగులరైజేషణ్, రీ సర్వే ప్రక్రియ, రేషన్ షాపుల ఏర్పాటు తదితర అంశాలపై సమీక్షించి దిశానిర్దేశం చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో 46,015 మంది కౌలు రైతులకు సిసిఆర్సి కార్డులు మంజూరు లక్ష్యం కాగ, ఇప్పటి వరకు 11,579 మంది కౌలు రైతులకు సిసిఆర్ సి కార్డులు జారీ చేయడం జరిగిందన్నారు. మిగిలినవి రెవెన్యూ, వ్యవసాయశాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి నిర్దేశించిన లక్ష్యం మేరకు నిజమైన కౌలు




రైతులకు సిసిఆర్సి కార్డులు మంజూరుకు చర్యలు చేపట్టాలన్నారు. క్షేత్ర స్థాయిలో ఇంటిపట్టాల రీ వెరిఫికేషన్ ప్రక్రియ పటిష్టంగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ఇంటి నివేశన స్థలాల కోసం వచ్చిన దరఖాస్తులను సమగ్రంగా పరిశీలన చేసి అర్హులైన లబ్దిదారుల వివరాలను ఆన్ లైన్ లో అప్ లోడ్ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అర్హులైన లబ్దిదారులకు ఇంటి పట్టాలు మంజూరు చేయుటకు అవసరమైన స్థల సేకరణకు సంబంధించి ప్రస్తుతం ఉన్న లే అవుట్స్ లో అందుబాటులో ఖాళీగా ఉన్న ప్లాట్స్ వివరాలు సమగ్రంగా పరిశీలన చేసి తక్షణం నివేదిక పంపాలని సూచించారు. కోర్టు కేసుల వలె రెవెన్యు కేసులు కూడా ఆన్ లైన్ లో చూసుకునేందుకు వీలుగా ప్రతి రెవెన్యూ కేసు వివరాలను ఆన్ లైన్ లో అప్ లోడ్ చేయాలని, ఇప్పటికే చాలా వరకు రెవెన్యూ కేసులను ఆన్ లైన్ లో అప్ లోడ్ చేయడం జరిగిందని, మిగిలిన రెవెన్యూ కేసులు కూడా ఆన్ లైన్ లో ఆప్ లోడ్ చేయుటకు సంబంధిత రెవెన్యూ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అన్నదాత సుఖీభవ పథకంనకు సంబంధించి పెండింగ్ లో వున్న ఈకేవైసి ప్రక్రియను పూర్తీ చేయాలని జిల్లా కలెక్టర్, తహసిల్దార్లను ఆదేశించారు. జి.ఓ ఎంఎస్ 30 ప్రకారం రేగులరైజేషణ్ ప్రక్రియను కూడా పూర్తీ చేయాలని జిల్లా కలెక్టర్, రెవెన్యు అధికారులను ఆదేశించారు. 22ఏ డాటెడ్ ల్యాండ్, భూమి అప్పగింత, అసైన్ మెంట్ ల్యాండ్ లకు సంబంధించి వచ్చిన అర్జీలను పెండింగ్ లేకుండా సకాలంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, రెవెన్యు అధికారులను ఆదేశించారు. ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా క్షేత్ర స్థాయిలో రీ సర్వే ప్రక్రియ పటిష్టంగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. వృద్ధులకు, దివ్యాంగులకు వారి ఇంటి వద్దకే రేషన్ అందించేలా ప్రత్యేక దృష్టి సారించాలని, అలాగే రేషన్ కార్డుదారులందరికీ రేషన్ షాపుల ద్వారా రేషన్ అందించే కార్యక్రమం పటిష్టంగా అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ వీడియో సమావేశంలో ఎస్‌డిసిలు వరకుమార్, శ్రీధర్, జాన్సన్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస రావు, హౌసింగ్ పిడి శ్రీనివాస ప్రసాద్, డిఎస్‌ఓ పద్మశ్రీ, డిఎం సివిల్ సప్లైస్ వరలక్ష్మి, జిల్లా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారి గౌస్ భాషా, తదితర అధికారులు పాల్గొనగా క్షేత్ర స్థాయి నుండి రెవెన్యు డివిజనల్ అధికారులు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# పేదల పట్ల ఎనలేని కృషి చేసిన వ్యక్తి సాంబయ్య





(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, జులై 1)

కమ్యూనిస్టు పార్టీలో ఉంటూ పేద ప్రజల సమస్యల కోసం ఎనలేని కృషి చేశారని, ఆయన సేవలు మరువలేనివని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య అన్నారు. మంగళవారం యర్రగొండపాలెంలోని సీపీఐ కార్యాలయంలో సాంబయ్య 11వ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సభకు ఆవుల యోగయ్య అధ్యక్షత వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామయ్య మాట్లాడుతూ సాంబయ్య 1961లో గంగపాలెంలో జన్మించి వారి కులవృత్తి అయిన వడ్రంగి, కుమ్మరి పని చేసుకుంటూ ప్రైవేటుగా కరెంటు పని నేర్చుకొని గ్రామంలో ఎవరికి అవసరమైన వారి పని చేస్తూ గ్రామంలో ప్రజలకు సహకరించుచూ గ్రామ వెల్ఫేర్ గా విద్యుత్ శాఖ వారు నియమించబడి అంచెలంచలుగా ఎదిగారన్నారు. విద్యుత్ శాఖలో లైన్మెన్ గా పనిచేస్తూ 2017లో మరణించాడు. సాంబయ్య సీపీఐ సభ్యునిగా చేరి గంగపాలెంలో పార్టీ బలోపేతానికి ఎనలేని కృషి చేశారన్నారు. పార్టీకి అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందించారన్నారు. అయ్యగానపల్లి భూ పోరాటంలో ఎంతో సహకరించాలని అన్నారు. ఈ సభలో సీపీఐ సీనియర్ నాయకులు టీసీహెచ్ చెన్నయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కెవి కృష్ణ గౌడ్, వై వెంకట శివయ్య, సీపీఐ మండల కార్యదర్శి మన్నె సాంబశివరావు, మొగిలి వెంకటేశ్వర్లు, ఎస్కే నీరా, చట్టం వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

### 9న జరిగే దేశవ్యాప్త కార్మిక సమ్మెలో పాల్గొనండి

### సిఐటియు జిల్లా నాయకులు జీవీబీ కుమార్



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జులై 1)

నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనాలను అమలు చేయాలని కోరుతూ జూలై 9న జరిగే దేశవ్యాప్త కార్మిక సమ్మెలో పాల్గొనాలని, కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మికుల చట్టాల ను హరించి, ఆ స్థానంలో తెచ్చిన లేబర్ కోడ్లను రద్దు చేయాలని, కేంద్ర ప్రభుత్వ ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, పెరిగిన ధరలకు అనుగుణంగా కార్మికులకు కనీస వేతనాలను అమలు చేయాలని కోరుతూ జూలై 9న దేశవ్యాప్తంగా జరిగే కేంద్ర కార్మిక సంఘాలు తలపెట్టిన కార్మిక సమ్మెను ఉలవపాడు మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా నాయకులు జీవీబీ కుమార్ కోరారు. పిటిపి ఫ్యాక్టరీ వద్ద ఈరోజు జరిగిన గేట్ మీటింగ్ లో కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. సీఐటీయూ జిల్లా నాయకులు జీవీబీ కుమార్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికుల హక్కులను కాల రాస్తుందని పేర్కొన్నారు. సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె చేసే హక్కు, పరిశ్రమల్లో కార్మికుల సమస్యలపై యాజమాన్యంతో బేరసారాలను ఆడే హక్కులను హరించేందుకు పూనుకున్నదని పేర్కొన్నారు. పోరాడి సాధించుకున్న హక్కులను నిలుపుకునేందుకు, కాపాడుకునేందుకు జరిగే కార్మిక సమ్మెలో కార్మికులందరూ పాల్గొనాలని కోరారు. అనంతరం యాజమాన్యానికి సమ్మె నోటీస్ ఇచ్చారు. ఈ గేట్ మీటింగ్ లో పి టి పి స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆఫీస్ బేరర్లు గంజి శ్రీనివాసులు, చిలకా. శ్రీనువాసులు,పి మస్తాన్ బి,ఆర్.సుబ్బారామ య్య,యు.వెంకట సుబ్బయ్య, కమిటీ సభ్యులు పి. భారతి, కండ్లకుంట వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఫింగర్ ప్రింట్ విభాగానికి ఎస్ఐ శివ సుబ్రహ్మణ్యం బదిలీ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 1)

సాధారణ బదిలీలో భాగంగా మంగళగిరి ఫింగర్ ప్రింట్ బ్యూరో నుంచి ప్రకాశం జిల్లా ఫింగర్ ప్రింట్ విభాగానికి ఎస్సై శివ సుబ్రహ్మణ్యం బదిలీ అయ్యారు. జిల్లా ఫింగర్ ప్రింట్ విభాగంలో రిపోర్ట్ చేసిన అనంతరం, మంగళవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

# డ్రోన్ కెమెరాలతో శాంతి భద్రతల పటిష్టత

### నేరాల కట్టడి, క్షేత్ర స్థాయిలో చట్టవ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట

### జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 1)

ప్రకాశం జిల్లా పరిధిలో లా, ఆర్డర్ కాపాడుట, నేరాలు, ట్రాఫిక్ నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాలపై నిఘా, విపత్తు నిర్వహణ మరియు ఇతర పోలీసింగ్ అవసరాల కొరకు నాగులుప్పలపాడు పియస్ పరిధిలోని ఈదుమూడి గ్రామానికి చెందిన కూనం వీరభద్రరావు, కూనం పూర్ణ చంద్రరావు మంగళవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీకి అడ్వాన్స్ టెక్నాలజీతో కూడిన డ్రోన్ ను అందజేశారు. ఆ బహుకరించబడిన డ్రోన్‌ను నాగులుప్పలపాడు పోలీస్ స్టేషన్‌కు జిల్లా ఎస్పీకి అందజేశారు. అలాగే మద్యం తాగి వాహనాలు నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు గురై చాలా మంది ప్రమాదాలకు గురవుతున్నారనే ఆవేదనతో నాగులుప్పలపాడు మండలం,హెచ్ నిడమానూరు గ్రామానికి చెందిన మారెళ్ళ శ్రీనివాసరావు అనే వ్యక్తి బ్రీత్ ఎనలైజర్ జిల్లా ఎస్పీకి అందజేశారు. ఆ బహుకరించబడిన బ్రీత్ ఎనలైజర్‌ను ఎన్‌జీ పాడు పోలీస్ స్టేషన్ కు జిల్లా ఎస్పీ అందజేశారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఈ డ్రోన్ కెమెరా ద్వారా లా,ఆర్డర్, నేర నియంత్రణ, రద్దీగా ఉండే జంక్షన్లు పర్యవేక్షించడం ద్వారా ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడకుండా ట్రాఫిక్ నిర్వహణకు, వరదలు వంటి విపత్తు సమయంలో రెస్క్యూ, సహాయక చర్యలు, సెర్చ్ ఆపరేషన్స్ చేపట్టుటకు, పలు బందోబస్తులు, బహిరంగ సభలు, జాతరలు, ఊరేగింపు సమయంలో జన సమూహాన్ని పర్యవేక్షించడం ద్వారా క్రౌడ్ మేనేజ్మెంట్ ద్వారా అవాంఛనీయ సంఘటనలు నిలువరించుట, క్లౌడ్ పెట్రోలింగ్ ద్వారా సెన్సిటివ్, హాట్ స్పాట్ ప్రాంతాల్లో గస్తీ నిర్వహించుటకు, తప్పిపోయిన వ్యక్తులు, అనుమానితులను గుర్తించడం వంటి టార్గెట్ ట్రాకింగ్ కు, తీర ప్రాంత గస్తీకి, హైవేలపై బైక్ రేసులు అరికట్టుట, ఈవ్ టీజింగ్ సర్వేలన్స్, డ్రగ్స్ విక్రయం, సేవించడం, మారుమూల ప్రాంతాల్లో పేకాట స్థావరాలు, బహిరంగ, పబ్లిక్ ప్రదేశాల్లో మద్యపానం వంటి చట్టవ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలపై రియల్ టైం నిఘా ఉంచి వాటిని నియంత్రించడంలో చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో బ్రీత్ ఎనలైజర్‌లు ఎంతగానో ఉపయోగపడతాయని జిల్లా ఎస్పీ తెలిపారు. తాగి వాహనాలు నడిపే వారిని గుర్తించి, వారిపై తగిన చర్యలు తీసుకోని ప్రమాదాలను నివారించగలమన్నారు. ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలను పాటించాలన్నారు. బ్రీత్ ఎనలైజర్లను విస్తృతంగా వినియోగిస్తూ, పలు ప్రాంతాల్లో స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించి, మద్యం సేవించి వాహనాలు నడిపే వారి పట్ల చట్టపరమైన చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు రూరల్ సీఐ యన్ శ్రీకాంత్ బాబు, నాగులుప్పలపాడు ఎస్ఐ రజియా సుల్తాన్, సిబ్బంది, సంబంధిత గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.




# టీబీని నివారించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి

### టీబీని సమూలంగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యం

### మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, జులై 1)

టీబీని నివారించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. మంగళవారం నాడు ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం తూర్పునాయుడుపాలెంలో టి.బి ముక్త్ భారత్ అభియాన్ ర్యాలీలో మంత్రి స్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులతో కలిసి టీబీ నివారణకు ప్రతిజ్ఞ చేశారు. అనంతరం మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ....టీబీని నివారించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి. టీబీని సమూలంగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో టీబీకి ఉచిత పరీక్షలు, మందులు అందుబాటులో ఉన్నాయి. ఎవరికైనా టీబీ లక్షణాలు ఉంటే వెంటనే సమీప ఆసుపత్రికి వెళ్లి పరీక్షలు చేయించుకోవాలి. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమని, అందుకనుగుణంగా కూటమి ప్రభుత్వ పని చేస్తోందని మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.



# బీజేపీ నూతన అధ్యక్షుడు మాధవ్‌కు అభినందనలు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 1)

ఆంధ్రప్రదేశ్ బీజేపీ నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన పీవీఎన్ మాధవ్‌కి ఆత్మీయ శుభాకాంక్షలు తెలియజేస్తూ విజయవాడ ఎస్ ఎస్ కాన్వెక్షన్ హాల్ వద్ద ప్రమాణ స్వీకార కార్యక్రమంలో బిజెపి ప్రకాశం జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాధవ్‌ని గుర్తు చేసుకునేటప్పుడు తనదైన ఒక వ్యక్తిత్వం, రాజకీయం, తనదైన శైలిలో ప్రజలతో పార్టీ కలిసి పని చేయటం, వ్యక్తిత్వం అన్నప్పుడు దశాబ్దాల పాటు పార్టీలో ఉన్నప్పటికీ ఎలాంటి మచ్చ లేకుండా, తన రాజకీయ వారసత్వాన్ని, వారి నాన్న యొక్క పేరు ప్రతిష్టలను కాపాడుకుంటూ తనదైన పద్ధతిలో ముందుకు సాగుతున్నారు. మనస్ఫూర్తిగా వారిని మనం ఆదరించి, అభిమానించి, ఆదర్శంగా తీసుకోవలసిన అవసరం ఉందన్నారు. గతంలో కూడా కూటమిలో ఎమ్మెల్సీ ఉండటం, అలాగే కూటమి ప్రభుత్వంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కావటం, ఇతర పార్టీలతో కానీ, నాయకులతో కానీ, కూటమిలో కానీ, కలిసి పని చేయగలిగిన నేర్పరితనం, ఓర్పు మాధవ్ దగ్గర పుష్కలంగా ఉన్నాయన్నారు, పౌర సమాజంలో కుల మత, వర్ణ, వర్గాలకు అతీతంగా వ్యక్తిత్వం కలిగిన వారు పార్టీ కోసం అందరినీ కలుపుకొని పనిచేయగలరని పెద్దల అనుభవాలను తీసుకుని భారతీయ జనతా పార్టీకి, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి వారు తోడ్పడతారని, అందులో ఏ మాత్రం సందేహం లేదని, వారి స్ఫూర్తిని తామంతా కొనసాగిస్తామని తెలియ జేసుకుంటూ వారి నాయకత్వాన్ని అభినందించారు.

# అక్రమంగా ఇసుక తరలింపు సామాన్యులకు అందని వైనం

**అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్న ప్రజలు**





(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, జులై 1)

కొండేపిలో అట్లేరు మూసి నది ఆనుకొని జెసిపిల సాయంతో అక్రమంగా ఇసుక తరలిస్తున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి ఒక్కరికి ఇసుక ఉచితం అనటంతో సామాన్య ప్రజలకు ఉచిత ఇసుక మాత్రం అందడం లేదు. వేకువుజమున ,సాయంత్రం ,రాత్రి వేళల్లో జెసిబిల సాయంతో అక్రమంగా ఇసుకను తరలించకపోతున్నారు. ప్రభుత్వ నిబంధన ఉన్నప్పటికీ కూలీల చేత మాత్రమే ఇసుక తీసుకువెళ్లాలి. కానీ కొండపి మండలం నిబంధనలు విరుద్ధంగా జెసిపిలు పెట్టి మరీ ఇసుకుని తోడేస్తున్నారు ఇకనైనా అధికారులు స్పందించి అక్రమ ఇసుకుని అరికట్టాలని కొండపి ప్రజలు కోరుకుంటున్నారు.

# జులై 9 దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

**సిడిపిఓ మాధవి లతకు సమ్మె నోటీస్ ఇచ్చిన అంగన్వాడి వర్కర్స్ ,హెల్పర్స్ యూనియన్**



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జులై 1)

4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనం 26000 ఇవ్వాలని, దేశవ్యాప్త సమ్మెలో భాగంగా, జూలై 9వ తేదీన, ఉలవపాడు ప్రాజెక్టు పరిధిలో ఉన్న, 184 అంగన్వాడి సెంటర్లను మూసివేస్తామని, మంగళవారం నాడు, ఉలవపాడు సిడిపిఓ శ్రీమతి మాధవి లత గారికి, సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం, నాలుగు లేబర్ కోడ్ లను విధించి, కార్మికుల జీవితాలు వీధులపాలు చేస్తుందని దీనికి వ్యతిరేకంగా, జూలై 9వ తేదీన జరిగే సమ్మెలో అంగన్వాడీలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. అన్ని రకాల యాప్లను రద్దుచేసి ఒకే యాప్ కిందకి తీసుకురావాలని, ఫేస్ యాప్ లో రద్దు చేయాలని, బాల సంజీవని యాప్ లో మార్పు చేయాలని, ఐసిడిఎస్ బడ్జెట్లో నిధులు పెంచి, ఐసిడిఎస్ ప్రాజెక్టును బలోపేతం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు జివిబి కుమార్, ప్రాజెక్టు లీడర్ సిహెచ్ ఇందిరావతి, తిరుపతమ్మ, గీత కోటేశ్వరి, బి వరలక్ష్మి, శైలజ, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షోభంలోనూ మెరుగైన సంక్షేమం

**62.39 లక్షల మంది ఫించన్ లబ్ధిదారులకు ప్రతి నెలా రూ. 2,695 కోట్లు**

**పేద పిల్లల చదువుల కోసం ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా తల్లికి వందనం ఇస్తున్నాం**

**అభివృద్ధి, సంక్షేమానికి పర్యాయపదం కూటమి ప్రభుత్వం**

**మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**







(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, జులై 1)

రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా ప్రజలకు కూటమి ప్రభుత్వం మెరుగైన సంక్షేమం అందిస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. మంగళవారం ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం పొందూరు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛను అందజేశారు. అనంతరం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ గత 5 ఏళ్ళు జగన్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ఆర్థికంగా పీల్చిపిప్పి చేసి వైసీపీ నాయకులు వ్యక్తిగత ఆస్తులను పెంచుకున్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ లోటులో ఉన్నా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన పాలన దక్షతతో ఒక్కొక్కటిగా ఎన్నికల్లో హామీఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నారు. 62.39 లక్షల మంది ఫించన్ లబ్ధిదారులకు ప్రతి నెలా రూ. 2,695 కోట్లు ఇస్తున్నాం. పేద పిల్లల చదువుల కోసం ఇంట్లో ఎంతమంది పిల్లలున్నా తల్లికి వందనం ఇస్తున్నాం జగన్ రెడ్డి అమ్మఒడి పేరుతో ఇద్దరు బిడ్డలకు రూ 30 వేల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక ఒక్క బిడ్డకు రూ. 13000 ఇచ్చి చేతులు దులుపుకున్నారు. నేడు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీకి కట్టుబడి ఎంత మంది బిడ్డలు ఉంటే అంతమందికి రూ.13 వేల రూపాయలు వేశారు. అందుకనే జగన్‌రెడ్డిది తల్లికి మోసం పథకం, కూటమి ప్రభుత్వానిది తల్లికి వందనం పథకం. మహిళలకు ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తాం. త్వరలో అన్నదాత సుఖీభవ కేంద్ర ప్రభుత్వం తన వాటా జమ చేసిన వెంటనే రూ. 20 వేలు రాష్ట్ర ప్రభుత్వం తన వాటా కలిపి రైతుల ఖాతాల్లో జమ చేస్తుంది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగుపరుస్తూ ప్రజలకు అన్ని సంక్షేమ పథకాలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం ముందుంటుందని మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.

# రపారపా వైకాపాను శాశ్వతంగా లేవకుండా చేయాలి

**తెలుగుదేశంపార్టీ కార్యకర్తలంతా అదే లక్ష్యంతో పనిచేయాలి**

**సుపరిపాలనలో తొలిఅడుగు**

**ఇంటింటికీ తెదేపా ప్రచారంపై శ్రేణులకు దిశానిర్దేశం**







(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జులై 1)

రాష్ట్ర ప్రజలు 151 నుంచి 11 సీట్లకు పడేసినా బుద్ధి తెచ్చుకోకుండా రపారపా భాషతో చెలరేగి పోతున్న వైకాపాను శాశ్వతంగా లేవకుండా చేయాలని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలందరికీ ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు పిలుపునిచ్చారు. జగన్ పోతు పోతూ 10.5 లక్షల కోట్లు అప్పులు వారసత్వంగా ఇచ్చినా సంక్షేమం, అభివృద్ధిని పరగులు తీయిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఇచ్చే అసలు మద్దతు అదే అన్నారాయన. 65 లక్షల మందికి ఒకేసారి రూ.1000 పింఛన్ పెంచిన ముఖ్యమంత్రి చంద్రబాబుకి, జగన్‌కు ఎక్కడైనా పోలిక ఉందా అని ప్రశ్నించారు. వినుకొండలోని గంగినేని కల్యాణ మండపంలో మంగళవారం నాయకులతో నియోజకవర్గస్థాయి సమావేశం నిర్వహించారు. సుపరిపాలనలో తొలిఅడుగు- ఇంటింటికీ తెలుగుదేశం ప్రచారానికి సంబంధించిన గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జులై 2 నుంచి నెల పాటు ఇంటింటికీ తిరిగి ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. పింఛన్ల మొత్తం పెంపు, అన్న క్యాంటీన్ల పునః ప్రారంభం, మత్స్యకార భరోసా, తల్లికి వందనం పథకాలు ప్రభుత్వం అమలు చేసిందని, ఈనెలలో అన్నదాతా సుఖీభవ, ఆగస్టులో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించేందుకు రంగం సిద్ధం చేసిందని వివరించాలన్నారు.

నియోజకవర్గంలో చేస్తున్న, చేయబోయే అభివృద్ధి పనుల్ని వివరించాలని తెలిపారు. జగన్ హయాంలో ఒక్కరికే అమ్మఒడి అందితే కూటమి ప్రభుత్వం ఇద్దరు, ముగ్గురు పిల్లలు ఉన్నప్పటికీ తల్లికి వందనం ఇస్తున్నామని అన్నారు. చంద్రబాబు చెప్పిన దానికంటే మెరుగ్గా పనిచేయాలని, మంచి ఫలితాలు అందుకోవాలని, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మంత్రిలోకేష్ పనిచేస్తున్నారని, ఉచితగ్యాస్ సిలిండర్‌పై ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామని తెలిపారు. ఈ నెలాఖరు లోపు అన్నదాత సుఖీభవ నిధులు రైతుల ఖాతాల్లో జమ కానున్నాయని, ఈ వివరాలన్ని ప్రజలకు తెలియజేయాలన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్ నినాదంలో భాగంగా 2చోట్ల ఎన్డీయే ప్రభుత్వం ఉండబట్టే రాజధాని అమరావతి, పోలవరం, విశాఖ ఉక్కుకు నిధులు వచ్చాయన్న చీఫ్‌విప్ జీవీ ఆ విషయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి కూడా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. తొలి ఏడాదిలోనే ఇన్ని పథకాలు ఇచ్చింది కూటమి మాత్రమే అన్నారు. ఇదే స్ఫూర్తితో ప్రతిఏడాది కొత్త పథకంతో ప్రజలకు మేలు చేద్దామని ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పంగా పెట్టుకున్నారన్నారు. ఆర్థిక ఇబ్బందుల్ని అధిగమిస్తూ కొత్త పథకాలు ప్రవేశ పెట్టాలనేది ఆయన ఆలోచనగా తెలిపారు. ఇదే సమయంలో మంత్రి లోకేష్ యువతకు ప్రాధాన్యం ఇస్తూ పార్టీకి కొత్త ఉత్తేజం తీసుకుని వస్తున్నారని అన్నారు. క్షేత్రస్థాయిలో బూత్ కన్వీనర్లు, కో బూత్ కన్వీనర్లలో బాగా పనిచేసిన వారికి అభినందలు తెలిపారు. డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, మానుకొండ శివప్రసాద్, కౌన్సిలర్లు, మండల పార్టీ అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు సేవే మా లక్ష్యం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 1)

ఒంగోలులోని శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నందు జాతీయ వైద్యుల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పశ్చిమబెంగాల్ మాజీ ముఖ్యమంత్రి, డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ (బిసి రాయ్) జన్మదినం సందర్భంగా జాతీయ వైద్యుల దినోత్సవం జరుపుకుంటామని శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రముఖ ఎముకలు మరియు కీళ్ల శస్త్ర చికిత్స వైద్య నిపుణులు డాక్టర్ చాపల వంశీకృష్ణ తెలిపారు. వైద్యులను గౌరవిస్తూ వారి అందించే సేవలను గుర్తిస్తూ ప్రతి సంవత్సరం జూలై 1వ తేదీన జాతీయ వైద్యుల దినోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ప్రతి కుటుంబ ఆరోగ్య సంరక్షణ కోసం శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అనుభవజ్ఞులైన వైద్యులతో అంకితభావంతో సేవలందిస్తుందని తెలియజేశారు.వైద్యాన్ని వృత్తిగా కాకుండా దానినో బాధ్యతగా తీసుకుంటూ.. ప్రజలకు సేవలు అందిస్తోన్న వైద్యులకు జాతీయ వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పేద ప్రజలకు సేవ అందించడమే శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లక్ష్యంగా గత 13 సంవత్సరాలుగా ప్రతి నెల మొదటి గురువారం అన్ని రకాల మల్టీ స్పెషాలిటీ వైద్య సేవలు ఉచితంగా అందిస్తున్నామని వీటితోపాటుగా షుగర్, థైరాయిడ్, ఎముకల పట్టుత్వ సాంద్రత పరీక్ష ,పాదాల నరాల స్పర్శ పరీక్ష, గర్భిణీ స్త్రీలకు స్కానింగ్, హెచ్ బి, ఈసీజీ, యూరిక్ యాసిడ్, పల్స్ ఆక్సి మీటర్ పరీక్షలు మొదలైన 11 రకాల పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కేకును కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ప్రసూతి మరియు స్త్రీ వ్యాధి వైద్య నిపుణులు డాక్టర్ చాపల శాంత కుమారి , జనరల్ ఫిజీషియన్ డాక్టర్ సానల ధీరజ్ బాబు , మెదడు మరియు వెన్నుపూస శస్త్ర చికిత్స వైద్య నిపుణులు డాక్టర్ షేక్ వలి బాబు , జనరల్ మరియు లాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ దోనె సృజన్ , ఊపిరితిత్తులు మరియు శ్వాస కోశ వ్యాధి వైద్య నిపుణులు డాక్టర్ కుమార్ వర్మ , చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ పసుపులేటి సుధీర్, ముక్కు, చెవి, గొంతు శస్త్ర చికిత్స వైద్య నిపుణులు డాక్టర్ టి.సాయి ప్రసాద్, దంత వైద్య నిపుణులు, స్మైల్ డిజైనింగ్ స్పెషలిస్ట్ డాక్టర్ నందలూరు సరయు, డాక్టర్ చైతన్య, జనరల్ వైద్య నిపుణులు డాక్టర్ కొప్పోలు సౌమిత్ర పల్లవ్ , ప్రముఖ ఎమర్జెన్సీ వైద్య నిపుణులు డాక్టర్ సమీర్ ప్రముఖ ఫిజియోథెరపీ వైద్య నిపుణులు డాక్టర్ పొక్కిన ఏడుకొండలు, శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ జనరల్ మేనేజర్ బైరెడ్డి ప్రవీణ్ కుమార్, మార్కెటింగ్ మేనేజర్ షేక్ ఖాసిం సైదా, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.







# పోగొట్టుకున్న బంగారం బాధితుడికి అందించిన ఎస్ఐ చౌడయ్య

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, జులై 1)

మండలంలోని అయ్యంబోట్లపల్లి గ్రామానికి చెందిన పెదపోగు కోటయ్య అనే వ్యక్తి 30వ తేదీన యర్రగొండపాలెంలోని ఓ బ్యాంకులో గోల్డ్ పెట్టి తన కుటుంబ అవసరార్థం డబ్బులు తీసుకుందామనే క్రమంలో యర్రగొండపాలెం వచ్చాడు.




పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లా వద్ద సోడా తాగుతూ గోల్డ్ జారవిడుచుకొని వెళ్ళిపోయాడు. బ్యాంకు కి వెళ్లి చూస్తే బంగారం కనపడలేదు. తిరిగి వెళ్లి ఆ సోడా బండి దగ్గర వెతుకుతుండగా సోడా బండి యజమాని ఏమైంది పెద్దాయన అని అడిగాడు. ఇక్కడ సోడా తాగుదామని వచ్చి బంగారం పోగొట్టుకున్నాను. బ్యాంకు కి వెళ్లి ఎంత చూసినా కనిపించలేదంటూ ఆవేదన వ్యక్తం చేశాడు. వెంటనే సోడా బండి యజమాని అతను వెళ్ళిపోయిన తర్వాత వేరే వాళ్ళు వచ్చి సోడా తాగిన విషయాన్ని గమనించి సోడా బండి అతనికి ఫోన్ పే చేసిన విషయాన్ని అతనికి చెప్పాడు. వెంటనే పోలీస్ స్టేషన్‌కి వెళ్లి ఫిర్యాదు చేశారు. పట్టణ ఎస్ఐ పి చౌడయ్య వెంటనే స్పందించి ఫోన్ పే నెంబర్‌ను ట్రేస్ అవుట్ చేసి ఆ వ్యక్తిని గుర్తించి పట్టుకున్నారు. బాధిత వ్యక్తికి బంగారాన్ని అందజేశారు. ఈ సంధర్భంగా బాధితుడు మాట్లాడుతూ పోయిన తన బంగారంను వెతికి తనకు అప్పగించేందుకు కృషి చేసిన ఎస్ఐ పి చౌడయ్యకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# ఘనంగా జాతీయ డాక్టర్స్ డే వేడుకలు
## ప్రభుత్వ వైద్యులకు ఘన సన్మానం







(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, జులై 1)
యర్రగొండపాలెం పట్టణంలోని ఆర్అండ్ బీ అతిథి గృహంలో జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా ప్రభుత్వ వైద్యులు రోగులకు చేస్తున్న వైద్య సేవలను అభినందిస్తూ మంగళవారం గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం నియోజకవర్గ గౌరవాధ్యక్షులు షేక్ వలీసాహెబ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వెంకటాద్రిపాలెం ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ సయ్యద్ నాయబ్ రసూల్ మాట్లాడుతూ గ్రామీణ వైద్యులు కేవలం ప్రథమ చికిత్సలే చేయాలన్నారు. ప్రభుత్వ ఏరియా వైద్యశాల ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎం కృష్ణారెడ్డి మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా చేసిన బిసి, రాయ్ జన్మదినం సందర్భంగా ప్రతియేటా జులై ఒకటో తేదిన డాక్టర్స్ డే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వైద్యులు రోగులకు ప్రాణ బిక్ష పెట్టే వారుగా అభివర్ణించారు. వైద్య వృత్తిలో రోజురోజుకు గణనీయంగా అనేక మార్పులు వస్తున్నట్లు పేర్కొన్నారు. వైద్యులు రోగులకు భరోసా అన్నారు. కొండంత ఆశగా అభివర్ణించారు. ఇంకా ఎన్ఐసియూ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ వండే వెంకటేష్, న్యూరాలజిస్టు డాక్టర్ శ్యాం పెళ్లి మాట్లాడారు. అనంతరం వీరిని ఘనంగా సన్మానించారు. డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు పి జాషువ, ప్రధాన కార్యదర్శి టీ మస్తాన్ రెడ్డి, కోశాధికారి పఠాన్ ఇస్మాయిల్ ఖాన్, గౌరవాధ్యక్షులు షేక్ వలీసాహెబ్, గ్రామీణ వైద్యులు ఇ కోటి, వెంకటేశ్వర్లు, తిమోతి, బాల కోటి, నక్కా వెంకటేశ్వర్లు, సుబ్బ రామయ్య, కాటంరాజు, సయ్యద్ మాబు, హనోక్ గుదిబండ్ల శ్రీనివాసరావు, హనుమంతరావు, పోలు నరసింహ, లింగబాబు, జయపాల్, వణుకూరి నాగేశ్వరావు. బట్టపోతుల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

### జర్నలిస్టుల ఆధ్వర్యంలో చిరు సన్మానం

మీడియా రంగంలో నిబద్ధతతో సేవలందిస్తున్న సీనియర్ పాత్రికేయులు, డాక్టర్ షేక్ వలీసాహెబ్ యర్రగొండపాలెం నియోజకవర్గ గ్రామీణ వైద్యుల సంఘం గౌరవ అధ్యక్షులుగా కూడా పనిచేస్తున్న సందర్భంగా ఆయన జర్నలిస్టుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. శాల్వాలు, పూలమాలలతో సత్కరించారు. స్వీట్లు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో గర్నెపూడి కోటేష్, రషీద్, మారుపాకుల ఆంజనేయులు, షేక్ నాసర్ వలి, ఉప్పలపాటి యేసేబు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో మారుతున్న పేద, బలహీనవర్గాల జీవితాలు

### ఏడాది కూటమి పాలనలో ప్రతి ఇంటికీ పథకాల ఫలాలు
### వినుకొండలో పింఛన్ల పంపిణీలో పాల్గొన్న
### చీఫ్ విప్ జీవీ, డీసీసీబీ ఛైర్మన్ మక్కెన



(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జులై 1)
రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చినదగ్గర్నుంచి పేద, బలహీనవర్గాల జీవితాల్లో కొత్తవెలుగులు వస్తున్నాయని, ప్రతి ఇంటికీ ప్రభుత్వ పథకాల ఫలాలు అందుతున్నాయని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. గడిచిన ఏడాదిలో ఒక్క పింఛన్లకే రూ.34వేల కోట్లు వ్యయం చేశారని, అన్నిరకాల సంక్షేమపథకాలకు రూ.లక్ష కోట్లకు పైగా వెచ్చించిన ఘనత కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబుది అన్నారు. ఫలితంగానే ప్రభుత్వం, పథకాల సాయంతో ప్రజల జీవితాల్లో కొత్త మార్పును చూస్తున్నామన్నారు. వినుకొండ 3వ వార్డు ఇందిరా నగర్ లో మంగళవారం నిర్వహించిన సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీ కార్యక్రమం లో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, డీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు పాల్గొన్నారు. లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్ మొత్తాన్ని అందించారు. అదే విధంగా వారి సంక్షేమాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడిన చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు ప్రతి నెల 1వ తేదీ... సెలవు వస్తే ముందు రోజు ఇంటింటికీ ఠంచనుగా పింఛను ఇవ్వడం కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. సామాజిక భద్రతా పింఛన్ ద్వారా వృద్ధులు, వితంతు వులు, వికలాంగులు, ఆర్థికంగా వెనుకబడిన వారికి అందుతున్న ఆర్థిక సహాయం వారి జీవన నాణ్యతను మెరుగుపరచడానికి ఉపయోగపడుతోందన్నారు. అందుక్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చూడటం తమ బాధ్యత అని ఉద్ఘాటించారు. ఇందులో భాగంగా ప్రతినెల లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి, వారి సమస్యలను తెలుసుకుని, వారికి అండగా నిలబడటం ద్వారా ఇది



అందరి ప్రభుత్వం అనే సందేశాన్ని కూడా బలంగా ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయంలో మున్సిపల్ ఛైర్మన్ అబ్దుల్ గఫార్ పూజలు

(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జులై 1)
కనిగిరి సాయి బాబా దేవస్థానంలో మున్సిపల్ ఛైర్మన్ అబ్దుల్ గఫార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కనిగిరి మున్సిపల్ ఛైర్మన్ అబ్దుల్ గఫూర్‌కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు ప్రజా హక్కుల వేదికరాష్ట్ర అధ్యక్షులు ధూళిపాల మల్లికార్జునరావు, కనిగిరి టౌన్ షణ్ముఖ వెలుగు ప్రతినిధి గడ్డం తిరుపాల్, అబ్దుల్ గఫూర్‌కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.



## విద్యార్థిని, విద్యార్థులకు గుడ్ టచ్ - బ్యాడ్ టచ్ పై అవగాహన



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జులై 1)
కనిగిరిలోని మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు ప్రకాశం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కనిగిరి డిఎస్పి పి.సాయి ఈశ్వర్ యశ్వంత్, కనిగిరి సీఐ ఖాజావలి ఆధ్వర్యంలో కనిగిరి ఎస్ఐ టి శ్రీరామ్, కనిగిరి మండలంలోని చింతలపాలెం జెడ్పీ హైస్కూల్‌లో ఉపాధ్యాయుల సమక్షంలో విద్యార్థిని, విద్యార్థులకు గుడ్ టచ్ - బ్యాడ్ టచ్ కార్యక్రమంలో భాగంగా ప్రస్తుత సమాజంలో మహిళలు, మైనర్ బాలికలపై జరుగుతున్న లైంగిక వేధింపులు పై చట్టంలో ఉన్న శిక్షల గురించి, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై అవేర్నెస్ కల్పిస్తూ, వాటి బారిన పడకుండా ఉండాలని తెలిపారు.



## స్కూల్ బస్సులు ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్ఐ శివరామయ్య






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 1)
మద్దిపాడు మండలంలోని నారాయణ స్కూల్, నాగార్జున స్కూల్ లకు చెందిన స్కూల్ బస్సులను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసినట్లు మద్దిపాడు ఎస్ఐ శివరామయ్య అన్నారు. దీనిలో భాగంగా ప్రతి బస్సు యొక్క రిజిస్ట్రేషన్ డాకుమెంట్స్, ఫిట్నెస్ డాక్యుమెంట్స్, ఇన్సూరెన్స్ పొల్యూషన్, తదితరాలకు సంబంధించిన అన్ని రకాల డాక్యుమెంట్స్‌ను చెక్ చేశారు. బస్సు నడిపే డ్రైవర్ యొక్క డ్రైవింగ్ లైసెన్స్‌లు కూడా చెక్ చేశారు. ఈ సందర్భంగా ప్రతి స్కూలు యాజమాన్యం కూడా తప్పనిసరిగా బస్సులకు సంబంధించిన అన్ని పత్రాలు కలిగి ఉండాలి, బస్సు డ్రైవర్లు యొక్క ప్రవర్తనాల మీద నిఘా ఉంచాలి. తాగి బస్సులు నడిపకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వేగ నియంత్రణతో ఉండాలి ఎప్పటికప్పుడు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ద్వారా చెక్ చేయించుకుని సరైన ధ్రువపత్రాలను కలిగి ఉండాలి పరిమితికి మించి పిల్లలను బస్సులో ఎక్కించరాదు, రోడ్డు మలుపుల వద్ద వేగ నియంత్రణతో జాగ్రత్తలు తీసుకుని స్కూల్ బస్సులను నడపాలన్నారు. ఈ నిబంధనలు తప్పకుండా పాటించాలి లేనిచో ఆయా స్కూల్ యాజమాన్యాల మీద చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

## ఊరు వాడ ఎమ్మార్పీఎస్ జెండా కమిటీలు ఏర్పాటు చేయండి

### జులై 7న 31వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించండి
### జెండా నిర్మాణం ప్రారంభించిన జిల్లా ఇన్‌ఛార్జి ఎంఎస్‌పి జాతీయ అధ్యక్షుడు సొట్ట నరేంద్ర మాదిగ





(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జులై 1)
నియోజకవర్గంలోని సిఎస్‌పురం మండలం కొండ బోయినపల్లిలో జరిగిన ఎంఆర్‌పీఎస్, ఎంఎస్‌పీ మండల ముఖ్య నాయకుల సమావేశం కనిగిరి నియోజకవర్గ కో ఇన్చార్జ్ జేపీ రాజు, మండల ఇంచార్జ్ బలబద్ర శ్రీను మాదిగ వీరి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మహాజన సోషలిస్ట్ పార్టీ జాతీయ అధ్యక్షుడు, జిల్లా ఇంచార్జి సొట్ట నరేంద్ర బాబు మాదిగ పాల్గొన్నారు. ఈ సమావేశంలో గత 20 రోజుల నుండి జరుగుతున్న ఎంఆర్‌పీఎస్, ఎంఎస్‌పీ, ఎంవైఎం, ఎంఎస్‌ఎఫ్ వామ కమిటీల నిర్మాణం, జెండా దిమ్మె ల నిర్మాణాలు, ఇంచార్జిల పని తీరు పై సమీక్ష చేశారు. దాదాపు 31 ఏళ్ల పాటు మంద కృష్ణ న్న సారథ్యంలో,ఎంఆర్‌పీఎస్ చేసిన పోరాటాలు, సాధించిన ఫలితాలు, మాదిగ లు, ఇతర ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ, అగ్రకుల పేదలకు అందుతున్న ఫలాలు గురించి, భవిష్యత్లో అన్ని కులాల్లోని పేదలకోసం చేయబోయే పోరాటాలు, అందులో ఎంఆర్‌పీఎస్ మాదిగల పాత్ర, ఈ పోరాటాల పునాధులపై నిర్మించాల్సిన స్వతంత్ర రాజకీయ ఆవశ్యకత తదితర అంశాలపై ఉపన్యశించారు. ఈ కార్యక్రమంలో జిప్లస్ ప్రకాశం ఎం కుమార్, జి సుకుమార్, ఎం ప్రసాద్, జి దేవదానం, ఎన్ చంటి, సీమోన్ వివిధ గ్రామాల అధ్యక్షులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రకాశం జిల్లాలో క్యాపిటివ్ ఫిష్ సీడ్ నర్సరీలు ఏర్పాటు చేయాలి

### అధికారులకు మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజ నేయస్వామి ఆదేశం

(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, జులై 1)
ప్రకాశం జిల్లాలో క్యాపిటివ్ ఫిష్ సీడ్ నర్సరీలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం తూర్పు నాయుడుపాలెంలోని క్యాంపు కార్యాలయంలో జిల్లా డ్వామా, మత్స్యశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలో కొత్తగా 59 క్యాపిటివ్ ఫిష్ సీడ్ నర్సరీలు ఏర్పాటుకు ఆదేశాలిచ్చారు. సముద్ర తీరంలోని మత్స్యకారులకు సబ్సిడీపై పడవలు, వలలు అందజేయాలన్నారు. స్వర్ణాంధ్ర విజన్ 2047లో భాగంగా ఆక్వా కల్చర్, మెరైన్ ఇన్ ల్యాండ్ సెక్టార్ల లో వృద్ధి రేటు పెంచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా డ్వామా పీడీ, మత్స్యశాఖ జేడీ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కనిగిరి బ్రాహ్మణ సంఘం నాయకులు

## ధూళిపాళ్ల వీరభద్రరావు జన్మదిన వేడుకలు




(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జులై 1)

కనిగిరి బ్రాహ్మణ సంఘం మాజీ అధ్యక్షుడు ధూళిపాళ్ల వీరభద్రరావు జన్మదిన వేడుకలు సోమవారం కనిగిరి పట్టణంలోని మానసిక వికలాంగుల పాఠశాలల మధ్యలో ఘనంగా నిర్వహించారు, ముందుగా వీరభద్రరావు కేకును కట్ చేసి దివ్యాంగులకు పెట్టారు, దివ్యాంగుల మధ్య బ్రాహ్మణ సంఘం మాజీ అధ్యక్షుడు ధూళిపాళ్ల వీరభద్రరావు పుట్టినరోజు జరుపుకోవడం అభినందనీయం అని వికలాంగుల హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు ధూళిపాళ్ల మల్లికార్జునరావు అన్నారు , ప్రతి ఒక్కరూ దివ్యాంగుల పట్ల చేయూతనందించేందుకు తమ పుట్టినరోజును దివ్యాంగుల మధ్య జరుపుకోవడం ద్వారా వారిలో మనోధైర్యం కల్పించిన వారి అవుతారని ఆయన అన్నారు, జిల్లా వీఆర్వో సంఘ అధ్యక్షులుగా, కనిగిరి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడిగా ధూళిపాళ్ల వీరభద్రరావు చేసిన కృషిని అభినంద నియమని కనిగిరి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ వివి మనోహరావ్ అన్నారు, బ్రాహ్మణ కళ్యాణ మండపం, నిర్మాణంలో వీరభద్ర రావు కృషి అభినందనీయమని ఆయన అన్నారు, హనుమాన్ భజన సంఘం వద్ద వీరభద్ర రావు ప్రత్యేక పూజలు చేశారు, అనంతరం కేకును కట్ చేశారు, వీరభద్రరావును సంఘం నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం రాష్ట్ర సెక్రెటరీ సంగరాజు సాయి మనోజ్, ఏపీ ఎన్జీవో అసోసియేషన్ రాష్ట్ర నాయకులు సింగంపల్లి రాంప్రసాద్, కనిగిరి బ్రాహ్మణ సంఘం నాయకులు రామచంద్రుని మాల్యాద్రి, రామశాస్త్రి, పవని మురళి, సాదు చలపతిరావు ,ధూళిపాళ్ల రమణమూర్తి, మతుకుమల్లి మనోహర్, ఇంజనీరు నాగరాజు, ఆగస్త్యారారాజు హనుమంతరావు, మాలకొండశ్వరరావు, మారెళ్ల ఉమాకాంతు, తిమ్మరాజు వంశీ కొండూరి మాధవ శర్మ కొండూరి కృష్ణమూర్తి పునుగుటి నారాయణ ,ఎస్వీఎల్ నారాయణ , చక్కిలం మురళి, రావినూతల రమేష్, జి.రామస్వామి, గణపవరపు రవి, గట్టుపల్లి మల్లికార్జున రావు, బచ్చలి భాస్కర్, రామచంద్రుని రవి, ఆర్ వి సుబ్బయ్య, సురభి పవన్, విటపు గోపి, సురభి సురేష్ సురభి పవన్ కుమార్ ఆర్యవైశ్య నాయకులు పైడిమరి శ్రీనివాసులు, బొగ్గరపు శ్రీను, దళిత హక్కుల వేదిక జిల్లా అధ్యక్షులు గోన దానయ్య, ప్రజా హక్కుల వేదిక పట్టణ అధ్యక్షుడు బత్తుల సునీల్, వికలాంగుల హక్కుల వేదిక మహిళా విభాగం అధ్యక్షులు శ్రీరామ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.






# కాలువ పూడికతీత పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే ఇంటూరి







(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జులై 1)

కందుకూరు పట్టణ పరిధిలోని ఆనందపురం గ్రామంలో ఈరోజు మంగళవారం ఉదయం మోపాడు ఆయకట్టు పరిధిలోని పల్లె వాగు లో పూడికతీత కార్యక్రమంలో భాగంగా భూమి పూజ కార్యక్రమంలో కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. మోపాడు చెరువు ఆయకట్టు పొలాలకు చెరువు నుంచి నుంచి కాలువల ద్వారా పొలాలు నీరు చేరేందుకు కాలువల్లో పూడిక తీసి, రైతుల పంట పొలాలకు నీరు అందించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే తెలియజేశారు..

మోపాడు, మాచవరం ఆయకట్టు పరిధిలోని 7 పంట కాలువల్లో పూడిక తీయడం కోసం 43 లక్షలు రూపాయల నిధులను కూటమి ప్రభుత్వం ఖర్చు చేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. కూటమి ప్రభుత్వంలో రైతుల పంటకు పెట్టుబడి సాయం కింద త్వరలో అన్నదాత సుఖీభవ పథకం ద్వారా 20,000 రూపాయలు అందించినట్లు ఎమ్మెల్యేగా తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు స్వయంగా జేసీబీ తో పనులు మొదలుపెట్టారు. ఈ కార్యక్రమంలో కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, వి ఆర్ కోట సప్లై ఛానల్ అధ్యక్షుడు తల్లపనేని రవీంద్రబాబు, కంద్రా మాల్యాద్రి, పార్టీ నాయకులు తల్లపనేని మురళి, దామా మాధవరావు, రావుల నారాయణ, వడ్డెళ్ళ వెంకట్రావు మందలపు కోటేశ్వరరావు, మాదాల రవి తోకల మాల్యాద్రి, రావుల రవి, సూర్య వినోద్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి , ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు..

# డాక్టర్స్ డే సందర్భంగా ఘన సన్మానం



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, జులై 1)

డాక్టర్స్ డే సందర్భంగా స్టూడెంట్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా యర్రగొండపాలెం యూనిట్ ఆధ్వర్యంలో మంగళవారం గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం నియోజకవర్గ గౌరవాధ్యక్షులు షేక్ వలీ సాహెబ్‌ను శాలువతో ఘనంగా సన్మానించారు. ఇస్లాం పుస్తకాన్ని అందజేశారు. డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. గత 30 సంవత్సరాలుగా పేద ప్రజలకు, గిరిజనులకు అందిస్తున్న వైద్య సేవలను కొనియడారు. ఈ కార్యక్రమంలో స్టూడెంట్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా యర్రగొండపాలెం యూనిట్ ప్రెడిసెంట్ షేక్ రియాజ్, వైస్ ప్రెసిడెంట్ పఠాన్ సఫియుల్లా ఖాన్, సభ్యులు మాతిన్, నాసర్, నోమాన్, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థిని, విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

### కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో ఘనంగా డాక్టర్స్ డే కార్యక్రమం

### గ్రామీణ వైద్యులు సంక్షేమ సంఘం

### నియోజకవర్గ గౌరవాధ్యక్షులు షేక్ వలీసాహెబ్




(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, జులై 1)

వ్యక్తిగత శుభ్రత అనేది ఆరోగ్యానికి మూలాధారం మాత్రమే కాదు. మన వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించే ముఖ్యమైన అంశం అని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణ అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా మంగళవారం ఆ పాఠశాలలో డాక్టర్స్ డే ఘనంగా నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు వ్యక్తిగత శుభ్రత పట్ల గ్రామీణ వైద్యులు సంక్షేమ సంఘం నియోజకవర్గ గౌరవాధ్యక్షులు షేక్ వలీసాహెబ్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వలీసాహెబ్ మాట్లాడుతూ చిన్ననాటి నుంచే శుభ్రతపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండడం వల్ల జీవితాంతం ఆరోగ్యవంతమైన జీవనశైలి రూపొందుతుందన్నారు. విద్యార్థులు ప్రతి రోజు స్నానం చేయడం, శరీరాన్ని శుభ్రంగా ఉంచడం, చేతులను భోజనం ముందు, తర్వాత కడగడం, గోళ్లను కత్తిరించడం, దుస్తులను శుభ్రంగా ఉంచడం వంటి అలవాట్లు తప్పక పాటించాలని తెలిపారు. ఇవన్నీ ఆరోగ్యాన్ని కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తాయన్నారు. పక్కన కూర్చున్న స్నేహితుడికి ఆసహజమైన వాసన రాకుండా ఉండటానికి, ఇతరులకు ఇబ్బంది కలగకుండా ఉండటానికి కూడా శుభ్రత అవసరం అన్నారు. అలాగే టాయిలెట్ ఉపయోగించిన తర్వాత సబ్బుతో చేతులు కడుక్కోవాలని వివరించారు. శు భ్రత ఉన్న చోటే ఆరోగ్యం ఉంటుందని పేర్కొన్నారు. ఆరోగ్యం ఉన్న చోటే విద్యపై ఆసక్తి, చదువుపై ఏకాగ్రత పెరుగుతుందని తెలిపారు. విద్యార్థులు శుభ్రతను పాటించడం వలన తరగతుల్లో అధిక ఉత్సాహంతో పాల్గొనగలుగుతారని చెప్పారు. అలాగే వారు ఇతరులకు కూడా స్ఫూర్తిగా నిలుస్తారని సూచించారు. అనంతరం ఆయనకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణ కుమారి, ఈశ్వరి, అంజలి, మహాలక్ష్మి, అమరావతి, చరణ్, హేమలత, శారద, గోవర్ధిని, శివరామలక్ష్మి, సీనియర్ జర్నలిస్టు సిద్దెల నగేష్ తదితరులు




# అధికారంలో ఉన్నా ప్రతిపక్షంగా వ్యవహరించాలి

### ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 1)

కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం, పార్టీ సంస్థాగత నిర్మాణంపై చర్చించేందుకు ఒంగోలు నగరంలోని ఫంక్షన్ హాల్ నందు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు గారి అధ్యక్షతన నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా జనార్దన్ గారు మాట్లాడుతూ "సుపరిపాలనలో– తొలి అడుగు" కార్యక్రమాన్ని నెల రోజుల పాటు ఇంటింటికీ తీసుకెళ్లి విజయవంతం చేయాలని నేతలకు పిలుపునిచ్చాను. కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరాను. ఎన్నికల్లో 94 శాతం సీట్లను ప్రజలు గెలిపించారు. దీనికి ప్రధాన కారణం గత పాలకులకు ఉన్న అహంకారం, వారి పని విధానం. అందుకే మనల్ని పెద్దఎత్తున ఆశీర్వదించారు. ఈ గెలుపు వెనుక కార్యకర్తల కష్టం చాలా ఉంది. మనం అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నట్లే వ్యవహరించాలి. ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారం కోసం కృషిచేయాలని వివరించాను. రేపటి నుండి నేను కూడా ప్రతిరోజ ఇదొఒక్క డివిజన్ లోగాని గ్రామం లోగాని పాల్గొన్నడం జరుగుతున్నది. ముందుగా రేపు 5,6 డివిజన్లలో నేను పాల్గొన్నడం జరుగుతున్నది. కాబట్టి ప్రతి ఒక్క బూత్ కన్వీనర్, యూనిట్ కన్వీనర్ మీ బూత్ పరధిలో అధ్యక్షులు ఆధ్వర్యంలో ప్రతిఇంటిని సందర్శించి కూటమి మొదటి సం'రంలో చేసిన పనులను వారికి తెలియజేయాలి కోరడం జరుగుతున్నది.

ఈ కార్యక్రమంలో నగర పార్టీ అధ్యక్షులు బండారు మదన్, పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఏత్తున పాల్గొన్నడం జరిగినది.

# ఘనంగా డాక్టర్స్ డే



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 1)

ఒంగోలు ఉపాస్ సూపర్ స్పెషలిటీ హాస్పిటల్, చార్టెడ్ అకౌంటెంట్స్, ఉపాస్ హాస్పిటల్ నందు సంయుక్తంగా ఇంటర్నేషనల్ డాక్టర్స్ డే , చార్టెడ్ అకౌంటెంట్స్ డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామ చంద్ర రావు (రాంబాబు), డాక్టర్ విజయ గౌరి, ఉపాస్ హాస్పిటల్ డైరెక్టర్స్ డాక్టర్ ఉమాపతి చౌదరి, డాక్టర్ ప్రకాష్ చవల, డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ అనపర్తి శ్రీనివాస రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్స్ ,సీఏ బాల, సీఏ కూరపాటి సుబ్బారావు డాక్టర్ రామచంద్ర రావు , డాక్టర్ విజయ గౌరిని ఘనంగా సన్మానించారు. ఉమ్మడి ప్రకాశం వాసులకు వారు చేస్తున్న వైద్య సేవలను కొనియాడారు. ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్స్, సీఏ బాల, సీఏ కూరపాటి సుబ్బారావును ఉపాస్ హాస్పిటల్ డైరెక్టర్స్ పూల మాలలతో సన్మానించారు. ఒంగోలు చార్టెడ్ అకౌంటెంట్స్ మధుసూదన రావు ఎంవీ విజయ్ కుమార్, తిరువాయు కుమార్, జగన్ మోహన్, చైతన్య రెడ్డి, కృష్ణ కిషోర్, సుధీర్ కుమార్, అనిల్ కుమార్ , ఉపాస్ హాస్పిటల్ డాక్టర్ శ్రీధర్ చివుకుల, డాక్టర్ పోకిరి శ్రీనివాస్, జయవర్ధన్ ఉల్చి, డాక్టర్ పవన్ కుమార్ ఎన్.డాక్టర్ గోనుగుంట్ల శ్రీనివాస్, డాక్టర్ సువర్ణరాజు, డాక్టర్ రాధ, డాక్టర్ పవన్ కుమార్ కె.డాక్టర్ మహేష్ వేమవరపు, ఆర్థో ఫీజియో అసిస్టెంట్ డాక్టర్ జగదీశ్, జనరల్ మేనేజర్ బీఎన్ ఆనంద్ కుమార్, సీఏ రాజేష్ మాడిశెట్టి, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.



# మైనర్ బాలిక పై అత్యాచారం ముగ్గురు అరెస్ట్




(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, జులై 1)

కొమరోలు మండలంలోని తాటిచెర్ల మోటులో మైనర్ బాలిక పై దారుణమైన అత్యాచార ఘటన చోటు చేసుకుంది. ఈ కేసులో ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు మార్కాపురం డిఎస్పీ యు నాగరాజు తెలిపారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర చర్చకు దారి తీసింది. గతంలో కలసపాడు మండలంలో కలిసి నివసించిన చంద్రశేఖర్ అనే యువకుడు, కేత కుమారి అనే మహిళ మధ్య సన్నిహిత సంబంధం ఏర్పడింది. ఆ తరువాత ఇద్దరూ వేరు వేరుగా జీవిస్తున్నా, సంబంధాలు కొనసాగాయి. ఇటీవల కేత కుమారి గిద్దలూరులో నివసిస్తూ బాధితురాలి తల్లితో సన్నిహితంగా మెలిగేది. ఈ క్రమంలో ఆమె కుమార్తెను చంద్రశేఖర్ చూసి, "చిన్న పిల్లల్ని కలవాలని ఉంది, డబ్బులు ఇస్తాను" అని చెప్పడంతో వీరిద్దరి మధ్య కుట్ర ప్రారంభమైంది. జూన్ 26 రాత్రి కేత కుమారి బాధితురాలి ఇంటికి వెళ్లి తాళం తీస్తానని ఇంటికి తీసుకెళ్ళింది. ఆ సమయంలో బాలికను కూడా తనతో తీసుకెళ్లింది. అనంతరం గిద్దలూరు బస్టాండ్ వద్ద చంద్రశేఖర్, కేత కుమారి, బాలయ్య అనే యువకుడితో కలిసి బాలికను తాటిచెర్ల మోటులో ఉన్న భోజన హెూటల్‌కు తీసుకెళ్లారు. అక్కడ బీరులో కలిపిన శీతలపానీయం ఇచ్చి మత్తెక్కించి బాలికపై అత్యాచారం చేశారు. మిగిలిన ఇద్దరు కూడా దీనికి సహకరించినట్టు తెలుస్తోంది. బాలిక తల్లి శోధనలో హెూటల్‌కు చేరుకొని వారిని ప్రశ్నించగా, వారు బెదిరింపులకు దిగారు. "నాకు రాజకీయంగా మద్దతు ఉంది. దాన్ని బయట పెడితే ప్రాణాలతో ఉండరు" అని హెచ్చరించారు. అనంతరం బాలికను ఇంటికి తీసుకెళ్లిన తల్లి, జూన్ 27న కొమరోలు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు ఈ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, జూలై 1న ఉదయం డ్రమ్స్ రెస్టారెంట్ వద్ద ముగ్గురు ముద్దాయిలను అరెస్ట్ చేశారు. బాధితురాలి ఆరోగ్య పరిస్థితి పరీక్షించి వైద్య పరీక్షలు నిర్వహించినట్టు సమాచారం. ఈ ఘటనపై స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బాలిక భద్రతను తక్కువ చేసి, రాజకీయ బలంతో చట్టాన్ని చేతిలోకి తీసుకున్న నిందితులను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. పోలీసు అధికారులు మీడియాతో మాట్లాడుతూ, నిందితులపై సంబంధిత నేరశాఖ చట్టాల కింద కేసులు నమోదు చేసి, త్వరితగతిన విచారణ జరుపుతున్నామని తెలిపారు.

# రైతులు ప్రభుత్వ పథకాలు వినియోగించుకోవాలి




(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జులై 1)

మండలంలోని చెన్నుపాడు బోగనంపాడు గ్రామాలలో మంగళవారం వ్యవసాయ అధికారి రాము ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు దీనిలో భాగంగా రాము మాట్లాడుతూ వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు వ్యవసాయ మరియు అనుబంధ శాఖల అధికారులు శాస్త్రవేత్తలు అందరూ ఒకే వేదిక మీదకు వచ్చి రైతులకు ప్రభుత్వ పథకాలు మరియు సబ్సిడీలు గురించి అవగాహన కల్పించి సాంకేత సమాచారం అందించి క్షేత్రస్థాయిలో తక్షణం పరిష్కారం సూచించడమే దీని యొక్క ఉద్దేశమని తెలిపారు. అనంతరం పశువైద్యాధికారి శివరామకృష్ణ మాట్లాడుతూ గొర్రెలకు మేకలకు ఉచితంగా నట్టల నివారణ మందులు ఇవ్వడం జరుగుతుందని అదేవిధంగా గొర్రెలకు ఈ సీజన్లో వచ్చే నోటి జబ్బుకు టీకాలు అందుబాటులో ఉన్నాయని వీటితోపాటు పశు బీమా పశువులకు గోకులం షెడ్లు, పసు గ్రసాల పెంపకం వంటి పథకాలు అందుబాటులో ఉన్నాయన్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు పి పాండు వ్యవసాయ విస్తరణ అధికారి ఈ సుధీర్ గ్రామ రైతులు పాల్గొన్నారు



# సార్వత్రిక సమ్మెలో టైర్ బంద్ నిర్వహించాలి

సీఐటీయూ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 1)

దేశవ్యాప్తంగా జూలై 9న జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో టైర్ బంద్ నిర్వహించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు తెలిపారు. సీఐటీయూ కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం జరిగింది. తోట బ్రహ్మయ్య అధ్యక్షతన జరిగింది. సమావేశంలో సిఐటియూ జిల్లా కార్యదర్శి పాల్గొని ప్రసంగించారు. సార్వత్రిక సమ్మెలో టైర్ బంద్ నిర్వహించాలని కార్మికులకు పిలుపునిచ్చారు. రవాణా కార్మికుల పట్లకేంద్రం చిన్న చూపు చూస్తుందన్నారు. బియనస్ చట్టం లో 106 జీవో రద్దు చేయాలని కోరారు. రవాణా కార్మికులకు సంక్షేమ చట్టం తీసుకు రావాలని డిమాండ్ చేస్తున్నాం. నేషనల్ హైవే పర్మిట్ వాహనాలకుడబల్ డ్రైవర్స్ సిస్టమ్ పై చర్యలు తీసుకోవాలి. డీజిల్ పెట్రోల్ బీమా ప్రీమియం చార్జీలు తగ్గించాలి. విశ్రాంతి శాలలు ఏర్పాటు చేయాలి.వాహన స్క్రాపింగ్ సిస్టంలో మార్పులు తీసుకురావాలి. సెన్సార్ సిస్టం ఎత్తివేయాలి. ప్రైవేటీకరణ ఆపాలి. కార్మికులందరూ కలిసి రావాలని సార్వత్రిక సమ్మెలో సమ్మెను జయప్రదం చేయాలని శ్రీనివాసులు కోరారు.అనంతరం సమ్మె కరపత్రం ఆవిష్కరించారు.

# పొలం పిలుస్తుంది కార్యక్రమం







(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, జులై 1)

మండలంలోని లింగం గుంట్ల, వేములపాడు రైతు సేవా కేంద్రం నందు రైతు సేవ కేంద్రం పరిధిలో గల రైతులకు పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వరహించదమైనది. ఈ కార్యక్రమానికి ఏవో వి రవికుమార్ ఆధ్వర్యంలో కౌలు రైతు కార్డులను రైతులకు అందించారు . రైతులు తమ పంట పొలాల యందు ఏ పంటలు రకాలు పంటలు వేస్తారని తెలుసుకోవడం మెరుగైన సమాచారం ఇవ్వడం జరిగింది. రైతులు తమ పొలాల యందు వివిధ ఖరీఫ్ మరియు రబీ సీజన్ యందు ఈ పంట నమోదు చేసుకోవాలని కోరారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనది కావున రైతులు తొలకరి వర్షాలు పడిన వెంటనే రైతులు లోతైన దుక్కులు దున్ని తరువాత గట్లపైన చెట్లను తొలగించుటవర్షపు నీటిని నిలువుంచుకోవాలని కోరారు. వరి పొలాలలో పచ్చి రొట్టె ఎరువులు తొమ్మిదినుంచి 30 రకాల వరకు విత్తనాలను రైతులు వేసుకోవాలని కోరారు జనములు, జిలకలు, పిల్ల పెసరాలు విత్తనాలు కలిపి పొలంలో వేయడం వలన భూసారాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. ఇవి సహజంగా నత్రజని, భాస్కరాన్ని ఇవ్వగలవని భూమి బాగా గుల్లభరీ అందుతుందని తెలిపారు. మినుము, కంది, వరిలో వచ్చు పోషక లోపాలు గురించి తెలుసుకోవాలని సూక్ష్మ పోషకాలు జింకు, బోరా, కాపరు, గంధకము వాడిన అధిక దిగుబడులు సాధించవచ్చుఅనితెలిపారు. కౌలు కార్డులు స్థానిక సచివాలయంలోని విఆర్ఓ, విఏఏతో సంప్రదించి పొందవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు, విఏఏ, ఏఈఓ గోపికృష్ణ రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ జన్మదిన వేడుకలు





(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జులై 1)

కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ జన్మదిన వేడుకలు కనిగిరి మున్సిపల్ కార్యాలయంలోని మున్సిపల్ చైర్మన్ ఛాంబర్ లో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ కౌన్సిల్ సిబ్బంది స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు జన్మదినము పురస్కరించుకొని జన్మదిన కేక్ కట్ చేసి శాలువాలతో పుష్ప గుత్యంతో ఘనంగా సత్కారించి శుభాకాంక్షలు తెలియ జేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీ చైర్మన్‌గా అబ్దుల్ గఫార్ ప్రభుత్వ అధికారులతో ప్రజా ప్రతినిధులను సమన్వయముతో కనిగిరి మున్సిపాలిటీలో అనేకమైన అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. కరోనా వంటి విపత్తు కాలంలో ప్రజలకు ప్రభుత్వనికి వారు సేసిన సేవలు మరువలేవన్నారు.ఈ కార్యక్రమంలో కనిగిరి మున్సిపల్ అధికారులు, సచివాలయం సిబ్బంది మున్సిపాలిటీ వైస్ చైర్మన్‌లు కౌన్సిల్ సిబ్బంది, స్వచ్ఛంద సేవ సంస్థ ప్రతినిధులు, అభిమానులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాల విద్యార్థుల సమస్యల పై అర్జీ తీసుకోవడానికి నిరాకరించిన ఎంఈఓ

(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, జులై 1)

మండలంలోని రసీదుపురం గ్రామ దళిత కాలనీలో ఉన్న పాఠశాల సమస్యపై స్థానిక దళితులు మండల ఎంఈఓ కు సమస్యలతో కూడిన అర్జీ తయారు చేసుకొని వచ్చి ఎంఈఓ అర్జీ ఇవ్వబోగా అర్జీ తీసుకోవడానికి ఎంఈఓ గుర్రం పెద్దిరాజు నిరాకరించారని స్థానిక స్కూల్ కమిటీ చైర్మన్ ఓలా యేసు తెలిపారు అర్జీ ఇవ్వటానికి వచ్చినటువంటి యువకులు ఎంఈఓ కార్యాలయం ఎదుట అర్జీ పట్టుకొని నిరసన వ్యక్తపరిచారు. జిల్లా అధికారులకు ఇచ్చుకోండి నాకు వద్దు అంటూ కలెక్టర్కు డీఈవోకు ఇవ్వండి అంటూ అర్జీ తీసుకోవడానికి నిరాకరించారని తెలిపారు. ప్రజా సమస్యలపై సంబంధిత డిపార్ట్మెంట్ అధికారి ఏ శాఖకు చెందిన వారైనా ఆ శాఖకు చెందినటువంటి సమస్యల మీద ప్రజల ఫిర్యాదు తీసుకొని పరిశీలించి అవసరమైనటువంటి సలహాలు సూచనలు ఇవ్వాల్సి ఉండగా కనీసం అర్జీ తీసుకోవడానికి కూడా నిరాకరించడం అంటే ఇది పేదల పట్ల సంబంధిత అధికారి కు న్నటువంటి వైఖరిగా వారు తెలిపారు.రసీదుపురంలో ఉన్నటువంటి పాఠశాలను కోటతిప్పల్లో విలీనం చేస్తూ నిర్ణయం చేయగా ఈ నిర్ణయాన్ని పరిశీలించాలని బాధితులు అర్జీ ద్వారా తెలుపుటకు ఎంఈఓ కార్యాలయానికి వచ్చినారు రసీదుపురం నుంచి కోట తిప్పల గ్రామానికి సుమారు రెండు కిలోమీటర్లు దూరం ఉంటుంది ప్రస్తుతం రసీదుపురం పాఠశాలలో 33 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ఇందులో మూడో తరగతి నుండి 5వ తరగతి వరకు 18 మంది విద్యార్థిని, విద్యార్థులు ఉండగా ఒకటి నుండి రెండు తరగతుల వరకు 15 మంది వరకు ఉన్నారు గ్రామంలో నుండి కోటతిప్పల పోవాలంటే మార్గమధ్యలో వాగు దాటి వెళ్లాల్సి ఉంటుంది అదేవిధంగా కోతులు అడవి జంతువులు విష సర్పాల ప్రభావం కూడా ఈ ప్రాంతంలో అధికంగా ఉంటాయి.చుట్టూ జామాయి తోటలు అడవి చెట్లు అధికంగా ఉండటం కారణం సమస్యను పరిశీలన చేయకుండా ఏకపక్షంగా నిర్ణయం చేయడాన్ని వీరు తప్పుబట్టినారు ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బడుగు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజా సమస్యల పట్ల ఉన్నత స్థాయిలో ఉన్నటువంటి అధికారులు నిర్లక్ష్యం వీడాలని తెలిపారు సమస్యలపై ప్రజలు వస్తే వారిని రిసీవ్ చేసుకుని వారు చెప్పేది విని సానుకూలమైన పద్ధతిలో స్పందించాల్సిన అధికారులు జిల్లా అధికారులకు చెప్పుకోండి నేను తీసుకోను అని చెప్పడం సరైనది కాదన్నారు. విద్యా విలీనంలో జరుగుతున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలపై సోమవారం నాడు కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు వీరు తెలిపారు ఈ కార్యక్రమంలో కోలా అశోక్, పోలా యేసు, గుంటి ఏసు, కోలా కన్నా ,గుంటి దయన్న, తదితరులు పాల్గొన్నారు.




# 3న మండల సర్వసభ్య సమావేశం

(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జులై 1)

స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో గురువారం మండల సర్వసభ్య సమావేశం జరుగుతుందని ఎంపీడీవో డాక్టర్ పి సుజాత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని ఎంపీటీసీలు, సర్పంచులు ,జడ్పిటిసి ప్రజాపతిలో అన్ని శాఖల అధికారులు పాల్గొనాలని ఆమె సూచించారు.